ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -319 పేజీలు - 08 వెల - 06/- శుక్రవారం 21 ఫిబ్రవరి 2025





# ఢిల్లీ సిఎంగా రేఖాగుప్తా ప్రమాణం

దేశ రాజధాని ఢిల్లీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గురువారం మధ్యాహ్నం రామ్‌లీలా మైదానంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణస్వీకారం చేశారు. లెప్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికారాన్ని దక్కించుకున్న భాజపా.. ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించింది. దీనికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, భాజపా అగ్రనేతలు హాజరయ్యారు.

2లో

- ప్రమాణం చేయించిన ఎల్జీ వికె సక్సేనా
- హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు
- ఎన్డీ పక్షాన సిఎంలు, డిప్యూటి సిఎంలు హాజరు
- ప్రత్యేక ఆకర్షణగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్

## బిఆర్ఎస్ అండతోనే ఎపి జలదోపిడీ

- కృష్ణా జలాల్లో 200 టిఎంసిలు చాలన్న ఘనులు
- - శ్రీశైలం,సాగర్‌లను ఎపికి అప్పగించి చోద్యం చూశారు
- నీటిపారుదల రంగాన్ని సర్వనాశనం చేశారు
- - బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకంపై మండిపడ్డ ఉత్తమ్ కుమార్



2లో

## వాటామేరకే నీటిని వాడుకుంటున్నాం

- తెలంగాణ నేతల జలదోపిడి ఆరోపణలపై స్పందించిన చంద్రబాబు
- ఏపీ జల దోపిడీకి పాల్పడుతోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపణ
- కృష్ణా జలాల్లో అధిక నీటిని వాడుకుంటున్నామనే
- ఆరోపణలను కొట్టిపారేసిన చంద్రబాబు
- వాటా మేరకే నీటిని వినియోగించుకుంటున్నట్లు వెల్లడి



2లో

## కూటమి నేతల్లో ఎక్కడా సమన్వయ లోపం లేదు

- వెన్ను నొప్పి కారణంగానే కొన్నికార్యక్రమాలకు దూరంగా ఉన్నా
- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం
- ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ స్పష్టీకరణ




న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20 (రిపబ్లిక్ న్యూస్): ఏపీలో మూడు పార్టీల నేతలు సమన్వయంతోనే కలిసి ముందుకు వెళుతున్నట్టు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఢిల్లీలో సిఎం రేఖాగుప్తా ప్రమాణ స్వీకారానికి గురువారం హాజరైన ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మిగతాది 2లో...

## ఏపీ ఫైబర్ నెట్ ఉన్నతాధికారులపై చైర్మన్ వేటు

**9 నెలలుగా ఒక్క రూపాయి కూడా ఆదాయం రాలేదన్న జీవీ రెడ్డి**

**అధికారులు సహకరించడంలేదని ఆరోపణ**



**అమరావతి ఫిబ్రవరి 20( రిపబ్లిక్ న్యూస్) :** కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడిచినా ఫైబర్ నెట్ కు పైసా ఆదాయం రాలేదని ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సంస్థలో ఉన్నతాధికారులు సహకరించడం లేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు ఉన్నతాధికారులను తొలగిస్తున్నట్లు గురువారం ప్రకటించారు. ఫైబర్ నెట్ బిజినెస్ హెడ్ గంధంచెట్టు సురేష్, ప్రొక్యూర్మెంట్ అసిస్టెంట్ మేనేజర్ శశాంక్ హైదర్ ఖాన్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ భరద్వాజలకు ఉధ్వాసన పలికినట్లు తెలిపారు.గత ప్రభుత్వ పెద్దలతో చేతులు కలిపి తొలగించిన ఉద్యోగులకూ జీతాలు చెల్లించారని జీవీ రెడ్డి మండిపడ్డారు. ఫైబర్ నెట్ లో సంస్కరణలు ప్రతిపాదిస్తూ 400 మంది ఉద్యోగులను తొలగించాలని ఆదేశించినా వారు పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ఆదేశాలపై ఎండీ, ఈడీ సంతకాలు చేయలేదన్నారు. ఇటీవల జీఎస్టీ అధికారులు ఫైబర్ నెట్ కు రూ.377 కోట్లు జరిమానా విధించిన విషయాన్ని తన దృష్టికి తీసుకురాలేదని చెప్పారు.ఈ తొమ్మిది నెలల్లో రాష్ట్రంలో ఒక్క కొత్త కనెక్షన్ కూడా ఇవ్వలేదని, సంస్థకు రూపాయి ఆదాయం రాలేదని తెలిపారు. ఎండీ దినేశ్ కుమార్ ఒక్క ఆపరేటర్ ను కూడా కలవడం లేదని, కనీసం సిబ్బందికి టార్గెట్లు కూడా పెట్టడంలేదని ఆరోపించారు. మిగతాది 2లో...

## నైతిక విలువలు పాటించాలి

- ఓటీటీ, సామాజిక మాధ్యమాలకు కేంద్రం హెచ్చరిక
- అశ్లీల కంటెంట్‌పై ఫిర్యాదులు వచ్చాయని వెల్లడి
- చిన్నారులకు 'ఏ' రేటెడ్ కంటెంట్ అందుబాటులో లేకుండా చూడాలన్న కేంద్రం




న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20 (రిపబ్లిక్ న్యూస్): ఓటీటీ, సామాజిక మాధ్యమాలు ఐటీ చట్టంలోని మార్గదర్శకాలను పాటించాలని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది. ఐటీ చట్టం-2021లోని నిబంధనలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేసింది. అశ్లీల కంటెంట్‌పై అనేక ఫిర్యాదులు అందాయని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది.

## ఏపీలో 25 వేల కోట్ల పర్యాటక పెట్టుబడులే లక్ష్యంగా అడుగులు



**: మంత్రి కందుల దుర్గేశ్**

2లో

- పర్యాటక రంగంలో పెట్టుబడులకు మంత్రి కందుల దుర్గేశ్ ఆహ్వానం
- ఢిల్లీలో సౌత్ ఏషియా లీడింగ్ ట్రావెల్, టూరిజం ఎగ్జిబిషన్ -2025పీపీపీ విధానంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని వెల్లడి
- ఇన్వెస్టర్లకు మెరుగైన రాయితీలు కల్పించి సహకారం అందిస్తామని భరోసా

# మిర్చి రైతుకు భరోసా

- మిర్చి ధర పతనంపై కేంద్రంతో మాట్లాడా... ఆందోళన వద్దు: ఢిల్లీలో చంద్రబాబు
- మిర్చి ధర పతనంపై కేంద్రమంత్రితో మాట్లాడినట్లు వెల్లడి
- రైతులను ఆదుకుంటామన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
- అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గడంతోనే మిర్చి ధర పతనమైందన్న చంద్రబాబు
- పోలవరం పురోగతి, కేంద్రసాయంపై జలశక్తి మంత్రితో చర్చించినట్లు వెల్లడి
- పోలవరం నీళ్లు బనకచర్లకు తీసుకెళ్లేందుకు కేంద్ర సాయం కోరామన్న ముఖ్యమంత్రి
- వృథాగా సముద్రంలోకి పోయే నీటినే ఏపీ ఉపయోగించుకుంటోందని స్పష్టీకరణ
- ఢిల్లీలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20 (రిపబ్లిక్ న్యూస్): మిర్చి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ధరలు తగ్గడంపై కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ధరలు భారీగా పడిపోయాయన్నారు. గతంలో అంతర్జాతీయ మార్కెట్ బాగుండటంతో రైతులకు మంచి ధర వచ్చిందన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గడంతో ధరలు పడిపోయాయని, మిర్చి రైతుల సమస్యలను కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లానని ఆయన అన్నారు. కేంద్రమంత్రి పర్యటనలో ఉన్నందున వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల సమస్యలను వివరించినట్లు తెలిపారు. శుక్రవారం అధికారులతో కేంద్రమంత్రి సమీక్ష నిర్వహిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.

మిగతా 2లో

# ఢిల్లీ సిఎంగా రేఖాగుప్తా ప్రమాణం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20 (రిపబ్లిక్ న్యూస్):
దేశ రాజధాని దిల్లీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గురువారం మధ్యాహ్నం రామ్‌లీలా మైదానంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. 27 ఏళ్ల తర్వాత దిల్లీలో అధికారాన్ని దక్కించుకున్న భాజపా.. ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించింది. దీనికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, భాజపా అగ్రనేతలు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పాల్గొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తోపాటు కేంద్రమంత్రులు, ఎన్డీయే కీలక నేతలు, 20 రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు పాల్గొన్నారు. మరోవైపు సినీ, పారిశ్రామిక రంగాల పలువురు ప్రముఖులు సైతం విచ్చేశారు.



27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో బీజేపీ కార్యకర్తలు, నేతలు సంబరాల్లో మునిగితేలుతున్నారు. ఉదయం ఇంటినుంచి బయల్దేరిన రేఖాగుప్తా.. హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఆమె రామ్‌లీలా మైదానానికి చేరుకొని, అందరినీ పలకరించారు. ఈ కార్యక్రమానికి సాధువులు, పలువురు ప్రముఖులు హాజరుకావడంతో భారీ భద్రత ఏర్పాటుచేశారు. 25,000 మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. రేఖా గుప్తాతో పాటు భాజపా ఎమ్మెల్యేలు పర్వేశ్ వర్మ, ఆశీశ్ సూద్, మజీందర్ సింగ్ సిర్సా, రవీందర్ ఇంద్రజ్ సింగ్, కపిల్ మిశ్రా, పంకజ్ కుమార్ మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కొత్త సీఎంకు జడ్ కేటగిరీ సెక్యూరిటీని కేటాయించనున్నారు. హరియాణాలోని జులానాలో 1974 జులై 19న జన్మించిన రేఖా గుప్తా.. దిల్లీ యూనివర్సిటీ పరిధిలోని దౌలత్‌రామ్ కళాశాలలో బీకాం చదివారు. ఆ సమయంలోనే ఏబీవీపీ ద్వారా విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించారు. 1995-96లో దిల్లీ వర్సిటీ విద్యార్థి సంఘం కార్యదర్శిగా పనిచేశారు. 1996-97లో అధ్యక్షురాలిగా సేవలందించారు. మేరఠ్‌లోని చౌధరీ చరణ్‌సింగ్ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రం పట్టా



పుచ్చుకొని కొంతకాలం న్యాయవాదిగా పనిచేశారు. 1998లో మనీశ్‌గుప్తాను వివాహం చేసుకున్నారు. 2007లో ఉత్తర పీతంపుర మున్సిపల్ కౌన్సిలర్‌గా విజయం సాధించారు. అనంతరం దక్షిణ దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆరెస్సెస్‌తో ఆమెకు సన్నిహిత సంబంధాలున్నాయి. సంఘ్ మహిళా సంబంధిత కార్యక్రమాల్లో ఆమె చురుకుగా పాల్గొనేవారు. ప్రస్తుతం భాజపా మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలిగా, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా ఉన్నారు. భాజపా నుంచి సుష్మాస్వరాజ్, ఉమాభారతి, వసుంధర రాజే, ఆనందీబెన్ పటేల్‌ల తర్వాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 5వ మహిళగా, దేశంలో విభిన్న పార్టీల నుంచి సీఎం పదవిని చేపట్టిన 18వ అతివగా రేఖాగుప్తా నిలిచారు.

# బిఆర్ఎస్ అండతోనే ఎపి జలదోపిడీ

హైదరాబాద్,ఫిబ్రవరి 20 (రిపబ్లిక్ న్యూస్):
ఏపీ ప్రభుత్వం చేస్తున్న జలదోపిడీకి భారాస ప్రభుత్వం సహకరించిందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేవలం 200 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత భారాసదని విమర్శించారు. నీటి పారుదల రంగాన్ని పూర్తిగా నాశనం చేసిన ఘనత బీఆర్ఎస్ దేనని కమిషన్ల కక్కుర్తితో అధిక వడ్డీకి వేల కోట్లు అప్పులు తెచ్చారని ఆరోపించారు. అప్పుల నుంచి బయటపడేందుకు తాము ప్రయత్నిస్తుంటే..బీఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎస్ఎల్ బీసీ టన్నెల్ ను పదేళ్లు పూర్తిగా పడుకోబెట్టారని ఆరోపించారు. లక్షా 85 వే లకోట్లు ఖర్చు చేసి ఎకరాకు నీళ్లివ్వలేదన్నారు ఉత్తమ్. సగం పూర్తయిన ప్రాజెక్టులను కేసీఆర్ పట్టించుకోలేదు.. విభజన చట్టం అమలు కోసం కేసీఆర్ ఎలాంటి ప్రయత్నం చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణకే 500 టీఎంసీలు కావాలని వాదన ప్రారంభించామన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే మహబూబ్‌నగర్ జిల్లా అద్భుతంగా ఉండేదన్నారు. భారాస ప్రభుత్వం వల్లే తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. జగన్‌తో స్నేహంగా ఉంటూ.. ఏపీ జలదోపిడీకి భారాస సహకరించిందన్నారు. జగన్ పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచుతున్నా, అక్రమంగా ముచ్చుమర్రి నిర్మిస్తున్నా కేసీఆర్ నోరెత్తలేదని మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్టుతో నీళ్లు రాలేదు కానీ.. భారాస నేత జేబులు



నిండాయి. కాళేశ్వరంపై రూ.లక్షా 30వేల కోట్లు ఖర్చు చేస్తే మేడిగడ్డ కూలిపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు అప్పు తెలంగాణ ప్రజలు ఎన్నటికీ తీర్చలేనంత భారంగా మారింది. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస ప్రభుత్వం కనీసం టెలిమెట్రీలు కూడా ఏర్పాటు చేయలేదు. కృష్ణా జలాలను జగన్ ప్రభుత్వం బేసిన్ అవతలకు తరలిస్తుంటే పట్టించుకోలేదు. కృష్ణా జలాల్లో 299 టీఎంసీలు మన హక్కు అయితే 190 టీఎంసీల కంటే ఎక్కువగా ఎప్పుడూ వాడలేదు. కృష్ణా బేసిన్‌లో ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే మన వాటా పూర్తిగా వాడుకునేవాళ్లం. ఏదుల, దిండి ప్రాజెక్టులను కూడా పదేళ్లలో పూర్తి చేయలేదని ఉత్తమ్ విమర్శించారు. ఈక్రమంలోనే శ్రీశైలం ప్రాజెక్టును ఏపీకి అప్పగిస్తామని 2021-22లో బీఆర్ఎస్ ఒప్పుకుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. నాగార్జున సాగర్ శ్రీశైలం ప్రాజెక్టుల్ని బోర్డుకు అప్పగిస్తామని 2021లో బీఆర్ఎస్ ఒప్పుకుందన్నారు. 2023 నవంబర్ లో సాగర్ ను ఏపీ ఆక్రమించింది.. ఏపీ ఆక్రమణ తర్వాతే సాగర్ సీఆర్పీఎఫ్ ఆధీనంలోకి వెళ్లిందన్నారు. ఉమ్మడి ఏపీలో శ్రీశైలం నుంచి రోజు 4.2 టీఎంసీలు తీసుకెళ్లారని చెప్పారు ఉత్తమ్. రాష్ట్రం వచ్చాక బీఆర్ఎస్ హయాంలో రోజూ 9.6 టీఎంసీలు దోచుకెళ్లారని ఆరోపించారు ఉత్తమ్. కృష్ణా నీళ్లను ఏపీకి దోచి పెట్టినందుకే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఓడించారని విమర్శించారు. హరీశ్ రావు ఇరిగేషన్ మినిస్టర్ గా కాదు..అసలు దేనికి పనికి రాడన్నారు. తెలంగాణ ప్రజలు, రైతుల ప్రయోజనాలు కాపాడుతామని వ్యాఖ్యానించారు.ఏపీ నీళ్ల దోపిడికి పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు . జగన్ దోస్తీ కోసం రాయలసీమ లిఫ్ట్, పోతిరెడ్డిపాడు వదిలేశారని చెప్పారు. పదేళ్లలో శ్రీశైలం నుంచి ఔట్ సైడ్ బేసిన్ 1200 టీఎంసీలు తరలించారని వ్యాఖ్యానించారు. తెలంగాణకు 550 టీఎంసీలు రావాల్సి ఉన్నా.. 298 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత కేసీఆర్ దేనని విమర్శించారు. కేసీఆర్ అసమర్థత,చేతగాని తనం వల్లే పాలమూరుకు నీటి కష్టాలు వచ్చాయన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కనీసం టెలిమెట్రీ పరికరాలు కూడా పెట్టలేదని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లు పాలమూరు ప్రాజెక్టులను పట్టించుకోలేదని విమర్శించారు. మేడిగడ్డ కూలితే ఒక్క పిల్లరే కూలిందని వాదిస్తున్నారు. వాళ్లే కట్టారు..వాళ్లే దోచుకున్నారు..వాళ్లే కూలగొట్టారు. కాళేశ్వరం అప్పులు తెలంగాణ ప్రజలకు ఎప్పటికీ భారమే. పాలమూరుకు వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు నిళ్లివ్వలే. నీళ్ల కోసం కాదు బీఆర్ఎస్ నేతలు జేబులు నింపేందుకు కట్టారు. కృష్ణా నీళ్లలో ఏపీ దోపిడిని కేంద్రానికి వివరించాం.. కృష్ణా జలాల వాటా విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది. ఏపీ నీళ్ల దోపడిలో కేంద్రం జోక్యం చేసుకోవాలని ఉత్తమ్ అన్నారు.

# మిర్చి రైతుకు భరోసా

**(మొదటి పేజి తరువాయి)**
మిర్చి ధర పతనంపై సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు.

రైతులను ఆదుకోవాలని కేంద్రాన్ని కోరాం

ఈ యేడాది 12 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి సేకరించాల్సి ఉందని ఆయన అన్నారు. ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి మార్కెట్‌కు వచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. దాదాపు 5 లక్షల ఎకరాల్లో ఈ ఏడాది రాష్ట్రంలో మిర్చి సాగైందని, ఎప్పుడూ లేనంతగా రేట్లు పడిపోయాయని ఆయన అన్నారు. ఏ పరిస్థితిలోనూ రైతులను ఆదుకోవాలని కేంద్రాన్ని కోరామని ముఖ్యమంత్రి తెలిపారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద 25 శాతం మాత్రమే ఇస్తారని, సాగు ఖర్చులను లెక్కలు వేసి ధరలు నిర్ణయించాలని అన్నారు. అవన్నీ సరిచేయాలని కేంద్రమంత్రిని కోరామని అన్నారు.

దీనిపై శుక్రవారం సమావేశమై చర్చించిన తర్వాత స్పష్టత ఇస్తామని కేంద్రమంత్రి చెప్పారని ముఖ్యమంత్రి తెలిపారు. ఏ విధంగానైనా రైతులను ఆదుకోవడమే ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. శనివారం వ్యాపారులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులతో మాట్లాడి ధరల పతనానికి కారణాలు తెలుసుకుంటామని ఆయన చెప్పారు. ఇప్పటికే కేంద్రానికి మూడు సార్లు లేఖలు రాశామని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా అధికారులు వచ్చి కేంద్ర అధికారులతో మాట్లాడారని అన్నారు. మిర్చి రైతులను ఆదుకోవాలని కోరడానికి ఢిల్లీకి వచ్చామని, రైతులు నష్టపోకుండా ఏం చేయాలో అది చేస్తామన్నారు.

రైతులను పట్టించుకోని వారు మాట్లాడుతున్నారు

పంటలకు సంబంధించి ధరలు ఒక్కోసారి తగ్గుతాయని, ఒక్కోసారి పెరుగుతాయని ముఖ్యమంత్రి తెలిపారు. రైతులకు గతంలో ఏమీ చేయలేని వారు ఇప్పుడొొచ్చి మాట్లాడుతున్నారని విమర్శించారు. 2019కి ముందు ధరలు తగ్గితే దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.138 కోట్లు విడుదల చేసి మిర్చి రైతులను ఆదుకున్నామని ఆయన తెలిపారు. మళ్లీ డబ్బులివ్వబోయేది ఎన్డీయేనే అన్నారు. బాధ్యత లేకుండా మిర్చి యార్డులోకి వెళ్లారని అన్నారు. ఎన్నికల కోడ్ అన్ని రాజకీయ పార్టీలకు వర్తిస్తుందని ఆయన గుర్తు చేశారు. అక్రమాలు చేసే వారికి రక్షణ ఇవ్వాలా? అని ప్రశ్నించారు.జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిసి జల్ జీవన్ మిషన్, పోలవరంపై చర్చించినట్లు చెప్పారు. పోలవరం పనులు సజావుగా సాగుతున్నాయని, 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చంద్రబాబు అన్నారు. నదుల అనుసంధానంపైనా చర్చించామన్నారు. సముద్రంలోకి వృథాగా వెళ్లే నీరు ఉపయోగించుకుంటే రాష్ట్రంలో కరువు లేకుండా ఉంటుందని అన్నారు. పోలవరం నుంచి బనకచర్ల నీళ్లు తీసుకెళ్లేందుకు కేంద్ర సహకారం కోరామని, దీనిపై అధ్యయనం చేయడానికి కేంద్ర ప్రతినిధులు కూడా రాష్ట్రానికి వస్తారని చెప్పారు.

జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికీ కుళాయి నీటిని అందించాలన్నది తమ లక్ష్యమని ఆయన అన్నారు. కానీ గత ప్రభుత్వం ఈ పథకాన్ని ఒక్క శాతం కూడా ఉపయోగించుకోలేదని విమర్శించారు. రాష్ట్రానికి రూ. 27 వేల కోట్లను కేంద్రం మంజూరు చేసిందని అన్నారు. పైపులైన్ల ద్వారా కాకుండా బోరు బావుల ద్వారా ఇస్తామని చెప్పారు. కేంద్రం ఇచ్చిన రూ.50 వేల కోట్ల నిధులను ఉత్తరప్రదేశ్ ఖర్చు చేసిందని, గుజరాత్‌లో ఇంటింటికీ కుళాయి ద్వారా నీళ్లు నిరంతరం ఇస్తున్నారని వెల్లడించారు.

కేంద్రం ఈ పథకాన్ని మళ్లీ నిబంధనలు మార్చి 2028కి పనులు పూర్తి చేయాలని సమయం పెంచిందని అన్నారు. దీని ప్రకారం గతంలో కేటాయించిన రూ.27 వేల కోట్లు మాత్రమే వస్తాయని, రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో కుళాయి ద్వారా నీరివ్వాలంటే అదనంగా రూ.54 వేల కోట్లు అవసరమని ఆయన అన్నారు. దీనిపై కూడా కేంద్రంతో మళ్లీ సంప్రదిస్తామని అన్నారు. ప్రస్తుతం రూ.27 వేల కోట్లకు డీపీఆర్ సిద్ధం చేసి కేంద్రాన్ని నిధులు కోరుతామని తెలిపారు.

గత ప్రభుత్వం అవలంభించిన తప్పుడు విధానాల వల్ల ప్రజలు ఏ విధంగా నష్టపోతారో ఈ జల్ జీవన్ మిషన్ ఒక ఉదాహరణ అని చంద్రబాబు అన్నారు. 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను ఐదేళ్ల పాటు నిర్వీర్యం చేశారని గత ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. వాటిల్లో కొన్ని పథకాలకు మేము వచ్చాక మ్యాచింగ్ గ్రాంట్ కేటాయించి నిధులు ఖర్చు చేసి యూసీలు ఇచ్చామని అన్నారు. కేంద్రం ఇచ్చే పథకాలు ఉపయోగించుకుంటే రాష్ట్రానికి ఎంతో మంచి జరుగుతుందని, కానీ గత ప్రభుత్వ చేతకాని పాలన వల్ల సమస్యలు వచ్చాయన్నారు. వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

నదులు ప్రవహించే వరుసలో చూసుకుంటే ఆంధ్రప్రదేశ్ చిట్టచివర ఉందని చంద్రబాబు అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నేను తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక ప్రాజెక్టులు పూర్తి చేసి తెలంగాణకు నీళ్ళందించామని అన్నారు. ఇప్పుడు సముద్రంలోకి వెళ్లే నీరు ఉపయోగించుకోవాలని చూస్తున్నామని, వృధాగా సముద్రంలోకి పోయే నీటిని ఏపీ ఉపయోగించుకునే అవకాశం ఉందని, వాటినే వాడుకుంటున్నామని ఆయన తెలిపారు. ఏపీలో ఎన్డీయే చిత్తశుద్ధితో ప్రజల కోసం పని చేస్తోందని ఆయన అన్నారు.

## వాటా మేరకే నీటిని వాడుకుంటున్నాం

**అమరావతి ఫిబ్రవరి 20( రిపబ్లిక్ న్యూస్) :**
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు తెలంగాణ రాష్ట్రానికి చెందిన పలువురు నాయకులు ఆంధ్రప్రదేశ్ జల దోపిడీకి పాల్పడుతోందంటూ చేసిన ఆరోపణలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. కృష్ణా నదిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధిక నీటిని వాడుకుంటుందన్న తెలంగాణ నేతల వాదనలో ఎటువంటి వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన వాటా మేరకే నీటిని వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో గోదావరి నదిలో మిగులు జలాలు పుష్కలంగా ఉన్నాయని, సముద్రంలో కలిసే నీటిని మాత్రమే అదనంగా వాడుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. కృష్ణా జలాల విషయంలో మాత్రం కొంత సమస్య ఉందని, దీనికి సత్వర పరిష్కారం కనుగొనవలసిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఏపీలో 25 వేల కోట్ల పర్యాటక పెట్టుబడులే లక్ష్యంగా అడుగులు

ఢిల్లీఫిబ్రవరి 20 (రిపబ్లిక్ న్యూస్):
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, రానున్న ఐదేళ్లలో రూ.25 వేల కోట్ల పెట్టుబడులను లక్ష్యంగా నిర్దేశించుకున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. బుధవారం ద్వారకా ఢిల్లీలోని యశోభూమిలో జరిగిన సౌత్ ఏషియా లీడింగ్ ట్రావెల్, టూరిజం ఎగ్జిబిషన్ -2025 (ఎస్ఏటీటీఈ)లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పర్యాటక రంగంలో ఉత్తేజం నింపేలా రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించిందని, తద్వారా పరిశ్రమలకు ఇచ్చే రాయితీలన్నీ పర్యాటకరంగానికి కూడా వర్తిస్తాయని తెలిపారు.ఏపీలో పర్యాటక అభివృద్ధి కోసం నూతన టూరిజం పాలసీ 2024-29ని తీసుకువచ్చామని వివరించారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ (పీపీపీ) విధానం ద్వారా పర్యాటకాభివృద్ధి చేయాలని భావిస్తున్నామని, పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు వచ్చే పెట్టుబడిదారులకు పెద్ద ఎత్తున మెరుగైన రాయితీలు, ప్రోత్సాహకాలను కల్పించి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసానిచ్చారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా టూరిజం సర్క్యూట్‌లు, యాంకర్ హబ్‌లు, థీమాటిక్ అప్రోచ్ ఏర్పాటు, అంతర్జాతీయ మౌలిక వసతుల కల్పన వంటి విభిన్న కార్యక్రమాలు, పర్యాటక ప్రాజెక్టులు చేపడుతున్నామని వివరించారు. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులకు తొలి గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలబెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా రాష్ట్రంలో టెంపుల్, అడ్వెంచర్, ఎకో, వెల్ నెస్, హెరిటేజ్, రిలీజియస్, అగ్రి, మెడికల్, క్రూయిజ్, బీచ్, కోస్టల్, సీప్లేన్, ఫిల్మ్ టూరిజంను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. పర్యాటక రంగం ద్వారా 15 శాతం ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులు ఆహ్లాదంగా ఉంటూ ఎక్కువ రోజులు గడిపేలా మెరుగైన సేవలు, మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని మంత్రి దుర్గేశ్ అన్నారు.

## కూటమి నేతల్లో ఎక్కడా సమన్వయ లోపం లేదు

**అమరావతి ఫిబ్రవరి 20( రిపబ్లిక్ న్యూస్) :**
వెన్ను నొప్పి కారణంగానే రాష్ట్రంలో కొన్ని సమావేశాలకు హాజరుకాలేకపోయానని.. ఇప్పటికీ వెన్ను నొప్పి తీవ్రంగా బాధిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. ఏపీని జగన్ అప్పుల కుప్పగా మార్చారని.. అందువల్ల ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని వెల్లడించారు. అయినా ఇచ్చిన హామీలు అమలు చేసుకుంటూ ముందుకు వెళు తున్నామన్నారు. పర్యావరణ, అటవీ శాఖలు తనకు చాలా ఇష్టమైన శాఖలని.. నిబద్ధతతో తన మంత్రిత్వశాఖ బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మధ్య ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కొన్ని సమావేశాలకు దూరంగా ఉండడంపై సోషల్ మీడియాలో పలు రకాల చర్చలు జరుగుతున్నాయి.. అయితే, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా ప్రమాణస్వీకారానికి.. ఎన్డీఏ సమావేశానికి హాజరైన పవన్ కల్యాణ్.. మీడియా చిట్‌చాట్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు.. ఏపీలో సమన్వయంతోనే కలిసి ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. వెన్ను నొప్పి కారణంగానే ఏపీలో కొన్ని సమావేశాలకి హాజరుకాలేకపోయానన్న ఆయన.. ఇప్పటికీ వెన్ను నొప్పి తీవ్రంగా బాధిస్తోందన్నారు.. ఢిల్లీ సీఎం ప్రమాణస్వీకారం వేదికపై ఎన్డీఏ నేతలను అందరినీ పలకరిస్తూ ముందుకు సాగిన ప్రధాని మోడీ.. ఏపీ డిప్యూటీ సీఎంను ప్రత్యేకంగా పలకరించారు.. ఇద్దరి మధ్య సరదా సంభాషణ సాగినట్టు ఆ దృశ్యాలను చూస్తుంటే స్పష్టమవుతుండగా.. ఆ ర్వాత మీడియాతో మాట్లాడిన పవన్ కల్యాణ్.. మీరు హిమాలయాలకు వెళ్తున్నారా? అంటూ ప్రధాని మోడీ ప్రశ్నించారని.. వేదిక పైకి వచ్చే సమయంలో ఎన్డీఏ నేతలందరినీ పలకరించిన మోడీ.. ప్రత్యేక వస్త్రధారణలో ఉన్న పవన్ ను చూసి కొద్దిసేపు ముచ్చటించారు.. మోడీ ఏం మాట్లాడారని మీడియా ప్రతినిదులు ప్రశ్నించగా.. వివరాలు వెల్లడించిన ఆయన.. ప్రధాని నాపై చాలాసార్లు జోకులు వేస్తుంటారు.. ఈ రోజు నా వస్త్రధారణ చూసిన తర్వాత అన్నీ వదిలేసి హిమాలయాలకు వెళ్తున్నావా? అని ప్రధాని అన్నారు.. అలాంటిదేమీ లేదని నేను చెప్పాను.. చేయాల్సింది చాలా ఉంది అని ప్రధాని మోడీకి చెప్పానంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు.

## నైతిక విలువలు పాటించాలి

**(మొదటి పేజి తరువాయి)** యూట్యూబ్‌లో అశ్లీల కంటెంట్‌ను నియంత్రించాలని ఇటీవల సుప్రీంకోర్టు కూడా ఆదేశించిందని గుర్తు చేసింది.ఇండియాస్ గాట్ లాటెంట్ షోలో రణ్‌వీర్ అల్హాబాదియా చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఈ క్రమంలో నిబంధనలు పాటించాలని కేంద్రం హెచ్చరించింది. చిన్నారులకు 'ఏ' రేటెడ్ కంటెంట్ అందుబాటులో లేకుండా చూడాలని ఆదేశించింది. నిబంధనలు ఉల్లంఘించే ఏ కంటెంట్‌ను కూడా ప్రసారం చేయవద్దని స్పష్టం చేసింది. వయస్సు ఆధారిత కంటెంట్ అందుబాటులో ఉండాలని తెలిపింది. ఓటీటీలు స్వీయ నియంత్రణను కలిగి ఉండాలని, నైతిక విలువలను పాటించాలని తెలిపింది.

## అన్న క్యాంటీన్‌లో అల్పాహార రుచి పరిశీలించిన కమిషనర్





కర్నూల్లో ప్రతినిధి ఫిబ్రవరి20(రిపబ్లిక్ న్యూస్): నగరంలో పరిమళ నగర్ వద్దనున్న అన్న క్యాంటీన్లో గురువారం ఉదయం నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అల్పాహార రుచిని చూశారు. నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణాన్ని చూసిన కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు రుచికర నాణ్యమైన ఆహారం అందించాలని, నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. అంతకుముందు ఆయన బండిమెట్ట, ఛత్రీబాగ్, బడపడఖాన ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. రహదారులపై శుభ్రత పనులు పూర్తి అయ్యాక, చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.

## నూతన కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

**- పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, కమిషనర్ రవీంద్ర బాబు**





కల్లూరు, ప్రతినిధి ఫిబ్రవరి20 (రిపబ్లిక్ న్యూస్): నగరంలో నూతనంగా ఏర్పడిన కాలనీల్లో, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరిత రెడ్డి, నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. గురువారం 35వ వార్డు చింతలముని నగర్ నందు రూ.8 లక్షలతో, 41వ వార్డు టీజీబీ కాలనీలో రూ.9.50 లక్షలతో, 36వ వార్డు ఎస్ఎల్వి నిలయం, వాసవి నగర్ ప్రాంతాల్లో రూ.9.90 లక్షలతో డబ్ల్యూబియం రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే, కమిషనర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరం రోజురోజుకు విస్తరిస్తుందని, నూతన కాలనీలో అధ్వానంగా ఉన్న రహదారులపై వెంటనే డబ్ల్యూబియం రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజా ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కారించేందు కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఈ రాజశేఖర్, ఎంఈ శేషసాయి, డిఈఈ క్రిష్ణలత, ఏఈ భానుప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## 'పీ4' సర్వేకు నగర ప్రజలు సహకరించాలి

**నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు**

కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి20(రిపబ్లిక్ న్యూస్)



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నగరంలో గురువారం నుండి పబ్లిక్ - ప్రైవేటు - పీపుల్స్ - పార్టనర్షిప్ (పీ4) సర్వే ప్రారంభమైందని, దీనికి నగర ప్రజలు సహకరించాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు కోరారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. పేదరిక నిర్మూలనలో భాగంగా అత్యున్నత ఆర్థిక స్థానాల్లో ఉన్నవారిలో 10% మంది అట్టడుగున ఉన్న వారిని, 20% మందికి చేయూత అందించుట, ప్రతి ఇంటి వారి ఆర్థిక పరిస్థితిని అంచనా వేయుట, ప్రభుత్వ ప్రాజెక్టుల ద్వారా అవసరమైన కుటుంబాలకు ప్రైవేట్ రంగ సహాయాన్ని అందించడం వంటి లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి ఇంటి వద్దకు సచివాలయ కార్యదర్శులు వస్తారని, వారు కోరిన సమాచారాన్ని ప్రజలు అందించాలని సూచించారు. వచ్చే నెల 2వ వరకు సర్వే జరుగుతుందని, పేదరిక నిర్మూలనకు ఎంతగానో దోహదపడే ఈ సర్వేకు నగర ప్రజానీకం సహకరించాలని కమిషనర్ కోరారు.

## పంట మార్పిడి తప్పనిసరిగా పాటించాలి

**- విత్తన ధ్రువీకరణ అధికారి ప్రతాప్ రెడ్డి**




పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారుల దృశ్యం

బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 20, (రిపబ్లిక్ న్యూస్):- రైతులు ప్రతి ఏటా ఒకే పంట సాగు చేపట్టకుండా పంట మార్పిడి చేస్తూ ఉండాలని విత్తన ధ్రువీకరణ అధికారి ప్రతాప్ రెడ్డి సూచించారు. గురువారం మండల కేంద్రం బండి ఆత్మకూరులో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని స్వాతితో పాటు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జొన్న పంట పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు విత్తనాల ఎంపికపై కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా జొన్న పైరుకు పురుగుమందులు తక్కువ మోతాదులో పిచికారి చేయాలన్నారు. అధిక దిగుబడులు సాధించేందుకు పంట మార్పిడి విధానం పాటించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది అశోక్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల కుల గణన చేపట్టాలి

**నక్కలమిట్ట శ్రీనివాసులు**






కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 20 రిపబ్లిక్ న్యూస్ రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టాలని బీసీ సంఘుల జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. బీసీ భవన్ లో నిర్వహించిన ఈసమావేశంలో బీసీ కుల సంఘులు, బీసీ సంఘుల నాయకులు పాల్గొని బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం విద్య, ఉద్యోగ,రాజకీయ రంగాల్లో వాటా కల్పించాలని కోరారు. అత్యంత జనాభా ఉన్న బీసీల్లో చైతన్యం వచ్చిందని తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి పదవులు బీసీలకు వచ్చేంత వరకు పోరాటం చేస్తామని తెలిపారు. ఇంతవరకు చట్టసభల్లో అడుగు పెట్టని బీసీ కులాలకు నామినేటెడ్ పదవులు కల్పించాలని బీసీ నాయకులు నక్కల మిట్ట శ్రీనివాసులు కోరారు. బీసీల జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించాలని నక్కల మిట్ట శ్రీనివాసులు కోరారు. ఈకార్యక్రమంలో నక్కల మిట్ట శ్రీనివాసులు, చంద్రప్ప,రాంబాబు,రంగా, సత్యన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం కడప లోనే కొనసాగించాలని...సిఐటియూ డిమాండ్..

**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి20 రిపబ్లిక్ న్యూస్**




ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో మరో మూడు బ్యాంకులు విలీనమైన తర్వాత ఏర్పడిన బ్యాంకు ప్రధాన కార్యాలయం కడప లోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు జిల్లా పరిషత్ ఆవరణలో ఉన్న ఎపిజీబి వద్ద సిఐటియూ ఓల్డ్ సిటీ నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు, దూదెకొండ కుమార్ అద్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమం లో సిఐటియూ ఓల్డ్ సిటీ అధ్యక్షుడు అబ్దుల్ దేశాయ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో నాలుగు గ్రామీణ బ్యాంకులను విలీనం చేసి ఒకే రాష్ట్రస్థాయి బ్యాంకు ను ఏర్పాటు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఆలస్యమైనా పుట్టింటికి తీసుకున్న నిర్ణయాన్ని సిఐటియూ స్వాగతిస్తున్నది గతంలో అనంతగ్రామీణ బ్యాంకు, పినాకిని గ్రామీణ బ్యాంకు, రాయలసీమ గ్రామీణ బ్యాంకులు 2006 లో విలీనం అయి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకుగా ఏర్పడినది, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం ఎక్కడ వుండాలి అని బావించినపుడు రాయలసీమ గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం కడప లోనే వుంది. దానికి సొంత బిల్డింగ్ వుంది.కాబట్టి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం కడప లోనే వుండాలని ఆరోజు నిర్ణయించడం జరిగింది.మార్గదర్శకాల ప్రాతిపదికన చూసినా నవంబర్ 4,2024వ తేదీన కేంద్ర ప్రభుత్వం ఆర్థిక శాఖ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ ఆర్ ఆర్ బి సెక్షన్ విడుదల చేసిన మార్గదర్శాల ప్రకారం గ్రామీణ బ్యాంకు ఏదైనా ఒక పెద్ద గ్రామీణ బ్యాంకు లో విలీనం అయినపుడు అతిపెద్ద గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం ఎక్కడుందో అక్కడే విలీనం తర్వాత ఏర్పడే రాష్ట్ర స్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయాలని, దీని ప్రకారం చూసినా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం కొనసాగించాలని గుర్తు చేశారు. సిఐటియు నగర్ నాయకులు దూదకొండ కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఇతర గ్రామీణ బ్యాంకు లతో, జాతీయ బ్యాంకు లతో సై అంటే సై అని పోటీ పడి పని చెస్తుంది న్నారు ఇతర గ్రామీణ బ్యాంకు లతో పోల్చి నపుడు డెబిట్ కార్డు, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్ నెట్ బ్యాంకింగ్, వాట్సాప్ బ్యాంకింగ్, ఆన్లైన్, అకౌంట్ తెరవడం క్యూఆర్ కోడ్స్,ఇలా అన్నింటిలోనూ మంచి ఫలితం సాధించిన బ్యాంకు గా, రాష్ట్ర లో గ్రామీణ బ్యాంకుల మొత్తం వ్యాపారం లో 43/శాతం వ్యాపారం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు కలిగి ఉంది, పొదుపు సంఘాల ఖాతా లు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు లోనే అధికంగా ఉన్నాయి కాబట్టి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం అమరావతి కి తరలించ కుండా కడప లోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు, కార్యక్రమం లో సిఐటియూ నాయకులు రామకృష్ణ సామేలు మరియు కార్మికులు పాల్గొన్నారు.

# వక్ఫ్ చట్ట సవరణ ను రద్దు చేయాలని కేరళ రాష్ట్ర ప్రభుత్వం తరహాలో ఏపీ అసెంబ్లీ కూడా తీర్మానం చేయాలి:- ఆవాజ్ కమిటీ డిమాండ్




కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 20 (రిపబ్లిక్ న్యూస్) వక్ఫ్ చట్ట సవరణ ను రద్దు చేయాలి,పార్లమెంటులో ఈ బిల్లు ను టిడిపి కూటమి ప్రభుత్వం అలాగే వైసిపి ఎంపీ లు జేడీయు అధినేత నితీష్ కుమార్ లు వ్యతిరేకించాలని డిమాండ్ చేస్తూ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ మీడియా సమావేశంలో ఆవాజ్ నగర అధ్యక్ష కార్యదర్శులు పి ఇక్బాల్ హుస్సేన్ ఎస్ ఎం డి షరీఫ్, జమాతే ఇస్లాం హింద్ నాయకులు మునీర్ అహ్మద్ లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత తన మతోన్మాద అజెండాను వినాశకర వైఖరిని చాలా స్పష్టంగా ముందుకు తీసుకువెళ్తా ఉందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు వక్ఫ్ అనగా అల్లా పేరు మీద దానం ఇవ్వడం అని అర్థం దానిని తిరిగి ఇచ్చిన దాత గానీ వారి వారసులు కానీ తీసుకోవడానికి అవకాశం లేదు ఈ వక్ఫ్ ఇచ్చిన ఆస్తులను అమ్మడానికి కొనడానికి వీలు లేనటువంటి పరిస్థితి ఉంది ఇది కేవలం ముస్లింల అభ్యున్నతి కోసం మహమ్మద్ ప్రవక్త కాలం నుండి వస్తున్న ఆచారం ఇది ప్రభుత్వానికి ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన ఆస్తిపాస్తులు కావని ముందు ప్రజానీకం తెలుసుకోవాలని వారు కోరారు ఇది బిజెపి యొక్క రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం ఆర్ఎస్ఎస్ ఆడుతున్న నాటకం తప్ప మరొకటి కాదని వారు వివరించారు హిందూ ముస్లింల మధ్య బతం పేరుతో తగాదా పెట్టి ఆర్ఎస్ఎస్ బిజెపి వారి కుర్చేది కాపాడుకోవడం కోసం ఈరోజు మత ఉన్మాద చర్యలకు కోరుకుంటున్నారని అందులో భాగంగానే గొడ్డు మాంసం, హిజాబ్, తలాక్ తలాక్ తలాక్ ఆర్టికల్ 370 ఎన్ ఆర్ సి ఎన్.పి.ఆర్ యూనిఫాం సివిల్ కామన్ కోడ్ లాంటి భయంకరమైన చట్టాలను తీసుకొని వచ్చి ముస్లిం సమాజాన్ని భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా హిందువుల మధ్య ముస్లింల మధ్య తగాదా పెట్టడమే పనిగా పెట్టుకోవడం అనేది జరిగింది అనే విషయాన్ని ప్రజలు గమనించాలి అనే వారు కోరారు . టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మేము ముస్లిం మైనార్టీల పక్షాన ఉంటాము అని హామీ ఇచ్చిందని ఎటువంటి హానికరమైన చట్టాలను కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ తెస్తే దాన్ని సపోర్ట్ చేయమని హామీ ఇచ్చారని ముస్లింల అభ్యున్నతి కోసం మైనార్టీల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వ పని చేస్తా ఉందని చెప్పిన మాట వాస్తవం అయితే మరి ఈ బిల్లు పార్లమెంట్లో గనుక వస్తే టిడిపి కూటమి ప్రభుత్వంతోపాటు వైసీపీ ఎంపీలు బీహార్ లో ఉన్న నితీష్ కుమార్ వ్యతిరేకించాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాబోవు కాలంలో మైనారిటీ సంఘాలతో పాటు ఎస్సీ ఎస్టీ బీసీ ఇతర ప్రజాతంత్ర ఉద్యమకారులను కలుపుకొని టిడిపి వైసిపి పార్టీల భారత పడతామని వారు హెచ్చరించారు ఈ పత్రిక విలేకరుల సమావేశంలో రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు చాంద్ భాషా, వెల్ఫేర్ పార్టీ నాయకులుమొహమ్మద్ యాహుబ్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలోని కౌలు రైతులకు ఎటువంటి సురిటి లేకుండానే బ్యాంకు రుణాలు ఇవ్వాలి

**ఏపీ కౌలు రైతుల సంఘం,, డిమాండ్**




కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 20 (రిపబ్లిక్ న్యూస్) ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈరోజు కర్నూలు నగరంలోని కల్లూరు ఎమ్మార్వో ఆఫీస్ ముందర ఉన్న లీడ్ బ్యాంకు మేనేజర్ కు వినతి పత్రం అందజేయడం జరిగినది ఇచ్చిన వారిలో జిల్లా కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే తిమ్మయ్య వి సత్యనారాయణ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్లప్ప సిపిఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు దళిత హక్కుల పోరాట జిల్లా కార్యదర్శి సి మహేష్ రైతు సంఘం జిల్లా నాయకులు సురేంద్ర , ఇంటి స్థలాల లబ్ధిదారుల కన్వీనర్ రబియ .మాధవి లీడ్ బ్యాంకు మేనేజర్ ను కలిసిన వారిలో ఉన్నారు తిమ్మయ్య గారు మాట్లాడుతూ జిల్లాలోని కౌలు రైతులు గణనీయమైన సంఖ్యలో ఉన్నారని ఆహార పంటలు వాణిజ్య పంటలు కూరగాయలు తదితర పంటలు పండిస్తున్నది కౌలు రైతులేని వీరికి బ్యాంకుల నుండి పంట రుణాలు ఇవ్వడం లేదని వడ్డీ వ్యాపారాల నుంచి అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకొని పంటలు పండిస్తున్నారు ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారుల హక్కు చట్టం 2019 చట్టం ప్రకారం గుర్తింపు కార్డు పొందిన వారికి ఎటువంటి హామీలు లేకుండానే బ్యాంకుల నుంచి పంట రుణాలు పొందే అవకాశం ఉన్నప్పటికీ కానీ బ్యాంక్ అధికారు భూమి యజమాని సురిటి సంతకం పెట్టాలని

భూ యజమాని పంట రుణం తీసుకోకూడదని భూ యజమానితో ఫోన్లు చేయించమని ప్రత్యేకంగా హామీ ఇవ్వాలని ఇప్పటికి భూ యజమానులకు బ్యాంకులో భూములపైన ఎటువంటి అప్పులు ఉండకూడదని అనేక రకాల ఆంక్షలు పెడుతూ కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వకుండగా బ్యాంకులు తిరస్కరిస్తున్నాయని గుర్తింపు కార్డులు లేని వారికి కౌలు మిత్ర గ్రూపులు (జాయింట్ లైయాబులిటీ గ్రూపులు)ఏర్పాటు చేసి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం వడ్డీలేని రుణాలు పంటలకు మంజూరు చేయాలని మొత్తుకున్న బ్యాంకులో పెడచెవున పెడుతున్నాయని నాబార్డు కూడా జే ఎల్ జి గ్రూపుల ద్వారా వ్యవసాయ పంట రుణాలు ఇవ్వాలని నిబంధనలు ఉన్నాయి ఇవి ఏమీ పట్టనట్లు బ్యాంకు అధికారులు వివరిస్తున్నారు పైగా కవులు రైతులకు పెద్ద ఎత్తున పంట రుణాలు ఇచ్చామని ఇటీవల అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ సమావేశంలో పేర్కొనడం విడ్డూరంగా ఉన్నది అని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం ఎటువంటి సురిటి లేకుండానే ?1,60,000 వరకు పంట రుణాలు ఇవ్వొచ్చని చెబుతున్నాయి కానీ ఎక్కడ ఇచ్చిన దాఖలాలు లేవు ఇటీవల కాలంలో 1,60,000 నుండి 2 లక్షల వరకు రుణ పరిమితిని పెంచారు అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం నాలుగు శాతం వడ్డీతో గతంలో ఉన్న మూడు లక్షల నుండి 5 లక్షల వరకు పంట రుణాలు పొందవచ్చని ఋణం పరిమితి కూడా పెంచారు మీరు వివిధ సందర్భాల్లో అన్ని బ్యాంకుల వారితో జిల్లాలో సమావేశాలు నిర్వహిస్తున్నారా సమీక్షలు కూడా చేస్తున్నారా మీరు రుణాలు ఇవ్వని బ్యాంకులపై ఒత్తిడి తీసుకువచ్చారా ప్రస్తుతం రబీ సీజన్లో పంట రుణాలు అవసరమైన వారు ముందుకు వచ్చి వారికి రుణాలు మంజూరు చేయాలి రాబోయే 2025,26 లో కౌలు రైతులకు పంట రుణాలు ఇప్పించకుండా సాగు చేస్తున్న భూమి యొక్క దామాషాను బట్టి పంట రుణాలు ఇచ్చే విధంగా అన్ని రకాల చర్యలు చేపట్టాలని లీడ్ బ్యాంకు మేనేజర్ గారిని తిమ్మయ్య కోరడం జరిగినది

లీడ్ బ్యాంకు మేనేజర్ కచ్చితంగా కౌలు రైతులకు రుణాలు ఇచ్చే దానికోసం మేము ఇప్పటికే అన్ని బ్యాంకుల పైన ఒత్తిడి తెస్తున్నామని అవసరమైతే మీ సంఘాల ఆధ్వర్యంలో కౌలు రైతుల మీటింగులు ఏర్పాటు చేస్తే మేము మరియు మా బ్యాంకు మేనేజర్లు వచ్చి వాళ్లకు అవేర్నెస్ వచ్చేటట్లు ఏ విధంగా లోన్లు పొందవచ్చు వివరిస్తామని కౌలు రైతుల సంఘం నాయకులకు హామీ ఇచ్చారు

## ఇస్కాల గ్రామం దగ్గర భవనాసి వాగుపై
# వెంటనే వంతెన నిర్వహించాలి

### :-మాల మహానాడు నాయకులు

పాములపాడు ఫిబ్రవరి 20 (రిపబ్లిక్ న్యూస్):- పాములపాడు మండలంలోని,ఇస్కాల గ్రామం దగ్గర ఉన్న భవనాసి వాగుపై వంతెన నిర్మించాలని కోరుతూ మాల మహానాడు మండల అధ్యక్షుడు మేకల.జాన్ బాబు ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకులు మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, నందికొట్కూరు తాలూకా అధ్యక్షుడు కలబండి.నాగరాజు, జనసేన పార్టీ నాయకులు జి.సాయి కృష్ణ, తదితర నాయకులతో మరియు ఇస్కాల గ్రామ ప్రజలతో కలిసి నందీశ్వర దేవాలయం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షుడు ఎం.జాన్ బాబు, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కే.అంకన్న, తాలూకా అధ్యక్షుడు కే.నాగరాజు, జనసేన పార్టీ నాయకులు జి.సాయి కృష్ణ, ఇస్కాల గ్రామ ప్రజలు మాట్లాడుతూ మండల కేంద్రమైన పాములపాడు నుండి ఇస్కాల గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న భవనాసి వాగుపై నందీశ్వర దేవాలయం దగ్గర వంతెన నిర్మించాలని పూర్వం నుండి నేటి వరకు చాలామంది









రాజకీయ నాయకులకు, ఎంపీలకు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇచ్చినా కూడా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భవనాసి వాగు వర్షాలు పడితే చాలు, నల్లమల అడవుల నుండి విపరీతంగా వరద నీరు వచ్చి రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. ఈ వాగు దాటే సమయాలలో మూగజీవాలు, మనసులు కొట్టుకొని పోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఈ భవనాసి వాగు ఒడ్డున నందీశ్వరాలయం ఉందని ప్రతి సంవత్సరము ఇక్కడ శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. ఇక్కడ ప్రతి సంవత్సరము నందుల తిరుణాల కూడా జరుగుతుందన్నారు. ఉత్సవాలను, తిరుణాలను చూడడానికి మండలంలోని చుట్టుపక్క గ్రామాల నుండి ప్రజలు భారీ సంఖ్యలో ఇక్కడికి వస్తారన్నారు. ఈ బ్రిడ్జి వలన పాములపాడు- కొత్తపల్లి మండలాలకు అనుసంధానం చేయడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కనుక మండల ప్రజల ఇబ్బందులను తెలుసుకొని (టిడిపి, జనసేన, బిజెపి)కూటమి ప్రభుత్వం వెంటనే భవనాసి వాగుపై బ్రిడ్జి నిర్మించి, ఆత్మకూరు వయా దుద్యాల, ఇస్కాల, పాములపాడు గ్రామాల మీదుగా కర్నూలుకు ఏపీ ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందీశ్వరాలయం పూజారి నవీన్ కుమార్, ప్రజాసంఘాల నాయకులు చంద్రబాబు, మేకల. స్వాములు, పి.గోపాలకృష్ణ, పి.లక్ష్మీనారాయణ, ఎస్.అజయ్, సుగుణమ్మ, ఇస్కాల గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# యస్.జి.టీ లను ఇన్విజిలేటర్, స్పాట్ డ్యూటీల నుండి మినహాయించాలి- ఆప్టా



కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 20(రిపబ్లిక్ న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాల్లో అధిక భాగం స్కూళ్ళలో ఒకరు లేక ఇద్దరు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఈ ఎస్జీటీ ఉపాధ్యాయులకు మార్చ్, ఏప్రిల్ నెలల్లో ఇంటర్మీడియట్ పరీక్షల ఇన్విజిలేషన్ డ్యూటీలు, పదవ తరగతి పరీక్షల ఇన్విజిలేటర్ మరియు స్పాట్ వాల్యూయేషన్ విధులు కేటాయిస్తున్నారు. అందువల్ల ప్రాథమిక పాఠశాలలు సింగిల్ టీచర్స్ స్కూల్స్ అవుతున్నాయి. దీంతో ఆయా ప్రాథమిక పాఠశాలల్లో విద్యా బోధనకు ఆటంకం కలుగుతున్నది. రాబోవు రోజుల్లో ఎస్జీటీ ఉపాధ్యాయులను పదవ తరగతి పబ్లిక్ పరీక్షల విధులకు ఉపయోగించడం వల్ల ఆయా ప్రాథమిక పాఠశాలల్లో విద్యా బోధనకు ఆటంకం కలుగుతుంది. కాబట్టి పదవ తరగతి పరీక్షల ఇన్విజిలేటర్ డ్యూటీ, స్పాట్ వాల్యూయేషన్ డ్యూటీల నుంచి ఎస్జీటీ ఉపాధ్యాయులను మినహాయించాలి, ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల్లో విద్యా బోధనకు ఆటంకం లేకుండా చూడాలి. రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ అసిస్టెంట్లను పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఇన్విజిలేటర్స్ గా నియమించాలంటూ ఆదేశాలు జారీచేసింది. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల కోసం 3450 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసింది. ప్రతి 20 మందికి ఒక ఇన్విజిలేటర్ ఉండాలని, అదనంగా అవసరం ఉంటేనే ఎస్జీటీలను నియమించుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులలో పేర్కొన్నది. ఎస్జీటీ ఉపాధ్యాయులను అవసరమైతేనె ఉపయోగిస్తామన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) స్వాగతిస్తోంది. కాబట్టి పదవ తరగతి పరీక్షల ఇన్విజిలేటర్ డ్యూటీ, స్పాట్ వాల్యూయేషన్ డ్యూటీల నుంచి ఎస్జీటీ ఉపాధ్యాయులను మినహాయించాలి, ప్రాథమిక పాఠశాలల్లో విద్యా బోధనకు ఆటంకం కలుగకుండా చూడాలి.ఎ జి ఎస్ గణపతి రావు రాష్ట్ర అధ్యక్షుడుకాకి ప్రకాష్ రావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

# ప్రతి ఇంట్లో భారత రాజ్యాంగం ఉండాలి

కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 20( రిపబ్లిక్ న్యూస్) స్థానిక క్లస్టర్ విశ్వవిద్యాలయ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల(పు) మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు సంయుక్త ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన వేదిక సామాజిక న్యాయ దినోత్సవాన్ని రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఇందిరా శాంతి అధ్యక్షతన నిర్వహించారు. సామాజిక న్యాయ దినోత్సవ సందర్భంగా న్యాయచట్టాలను పాటిస్తామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ లోక్ అదాలత్ వారు అందించే ఉచిత సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సీనియర్ సివిల్ జడ్జి బి. లీలా వెంకట శేషాద్రి ప్రసంగిస్తూ ప్రభుత్వ ఉచిత న్యాయ సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. న్యాయ సేవల అవగాహన కొరకు







ప్రతి ఇంట్లో భారత రాజ్యాంగం ఉండాలన్నారు.రోటరీ క్లబ్, కర్నూలు సభ్యులు రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ న్యాయ సేవ సంస్థల చట్టం 1987లో పేర్కొనబడిన ప్రజా ప్రయోజనాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. తంతి, తపాల, టెలిఫోన్ సేవలు, పర్యావరణ పరిరక్షణ పారిశుధ్యం, భీమా సేవలు, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, విద్య మరియు విద్యా సంస్థల సేవలు తదితర రంగాలలో అందించే ఉచిత న్యాయ సేవలను పౌరులు వినియోగించుకోవాలని తెలిపారు. లోక్ అదాలత్ రిటైర్డ్ చైర్మన్ బి. వెంకట హరినాథ్ మాట్లాడుతూ న్యాయ సంబంధిత పిర్యాదులు, దరఖాస్తులు చేసే విధానం పట్ల విద్యార్థులను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జే. హేమంత్, ఎ. సత్య నారాయణ, అధ్యాపకులు, డా. రోషన్న, శ్రీమతి నాగరత్న,మురళీధర్, ధర్మేందర్, శశికళ, డి. వెంకటస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

# "దివ్యాంగుల సదరం వెరిఫికేషన్ ను పారదర్శకంగా చేపట్టండి

### - డిఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బి సి నాగరాజు.



ఎమ్మిగనూరు ఫిబ్రవరి 20 ( రిపబ్లిక్ న్యూస్) ఎమ్మిగనూరు పట్టణంలోని "ప్రభుత్వ వైద్యశాల" లో దివ్యాంగుల వైకల్యానికి సంబంధించి నిర్వహిస్తున్న "సదరం వెరిఫికేషన్" క్యాంపులో వెరిఫికేషన్ అధికారులను రాష్ట్ర "దివ్యాంగుల సాధికారత ఫోరం" (డిఈఎఫ్) అధ్యక్షులు బి సి నాగరాజు కలిసి సదరం వెరిఫికేషన్ కు సంబంధించిన పలు అంశాలపై చర్చించడం జరిగింది. తదనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ అధికారిక రాష్ట్ర ప్రజా ప్రభుత్వం చేపట్టినటువంటి సదరం వెరిఫికేషన్ చాలా హర్షించదగ్గ విషయమని, ఈ వెరిఫికేషన్ లో చాలామంది వికలత్వం కానీ ఫేక్ వికలత్వంతో అడ్డదారుల్లో దళారుల ద్వారా డబ్బులు చెల్లించి "సదరం సర్టిఫికెట్లు" పొందిన వారందరూ బయటపడతారని, అలాంటి వారి సర్టిఫికెట్ల తొలగింపుతో అసలు సిసలైన వికలత్వంతో బాధపడుతున్న వారికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు, కావున మన దివ్యాంగులందరూ దీనికి సహకరించి, తమ వికలత్వాన్ని చెక్ చేయించుకోవాలని కోరారు, కావున అసలు సిసలైన వికలత్వంతో బాధపడుతున్న దివ్యాంగులు ఈ క్యాంపులో ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటే గానీ, ఏవైనా సలహాలు సూచనలు కావాలంటే మా సెల్ నెంబర్ : 9908337972 కు సంప్రదించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో డిఈఎఫ్ కార్యవర్గ సభ్యులు ఇస్మాయిల్, భాస్కర్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీపీఎస్సీ పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, అనుమతి లేదు.

### అభ్యర్థులు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు డిఆర్ఓ సి వెంకటనారాయణమ్మ.

కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 20 (రిపబ్లిక్ న్యూస్) పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, అనుమతించబడని డిఆర్ఓ సి. వెంకటనారాయణమ్మ తెలియజేశారు.గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఏపీపీఎస్సీ గ్రూప్ -2 పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, సమీక్షా సమావేశంను నిర్వహించారు.డిఆర్ఓ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, అనుమతించబడవని అన్నారు.ఈనెల 23 వ తేదీన ఏపీపీఎస్సీ గ్రూప్- 2 పరీక్షలు ఆదివారం ఉదయం 10:00 గంటల నుంచి 12:30 గంటల వరకు పరీక్షలుజరుగుతాయని, అభ్యర్థులు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదన్నారు. అభ్యర్థులు ఉదయం 09:30 గంటల వరకు గ్రేస్ పీరియడ్ తో కలిపి 9.45 గంటల వరకు అనుమతించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 3.00గంటల నుండి సాయంత్రం 5.30 వరకు నిర్వహించడం



జరుగుతుందని మధ్యాహ్నం 2.30 వరకు 15 నిమిషాలు గ్రేస్ పిరియడ్ అంటే 2.45 గంటల వరకు అనుమతించనున్నట్లు తెలిపారు.

హాల్ టికెట్, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని అన్నారు.జిల్లాలో 30 కేంద్రాలలో 9993 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నరన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి హాల్ టికెట్, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు (ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడి కార్డ్, మొదలైనవి) తీసుకురావాలన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు కల్పించామని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. అభ్యర్థుల సౌలభ్యం కోసం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ నంబర్ 08518-277305, ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉంటుందని, సందేహాలు ఉంటే



సంప్రదించాలని కోరారు.

ఏపీపీఎస్సీ డిప్యూటీ సెక్రటరీ కుమార్ రాజు, మాట్లాడుతూ ప్రతి అభ్యర్థి ప్రశ్నపత్రం సీరిస్ ను వ్రాసి %వాలీ=% జవాబు పత్రంలో మాత్రమే బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్నుతో నిర్దేశించిన ప్రదేశములు సర్కిల్ ను బబుల్ చేసేలా చూసుకోవాలన్నారు. ఎగ్జామినేషన్ పూర్తయిన తర్వాత ఇన్విజిలేటర్స్ జవాబు పత్రాలను జాగ్రత్తగా సీల్ చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు కూడా ఉంటాయి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో టౌన్ డిఎస్పి బాబు ప్రసాద్, ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ వి బాబురావు సెక్షన్ ఆఫీసర్లు బ్రహ్మేశ్వర రావు, కే. సుధాకర్ బాబు, ఏ ఎస్ ఓ లు కెఎస్ఎస్ అనిల్ కుమార్, టి ఆంజనేయులు, ఏ యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

# దౌర్జన్యం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 20 రిపబ్లిక్ న్యూస్: 20 సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్న తమను కొందరు దౌర్జన్యంగా ఖాళీ చేయించాలని చూస్తున్నారని భాదితులుపుల్లమ్మ, లక్ష్మీ దేవి, ఉరుకుందమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. కల్లూరు లోని కృష్ణారెడ్డి నగర్ లో ఇరవై సంవత్సరాల నుంచి కొట్టం వేసుకోని నివాసం ఉంటున్నామని పేదవారమైన మేము జిల్లా కలెక్టర్లకు వినతిపత్రం ఇస్తూ నివసించేందుకు ఇంటి స్థలం కెటాయించాలని విన్నవించుకున్నామని పుల్లమ్మ తెలిపారు. ఎమ్మార్వో తమ ధీన స్థితిని చూసి ముగ్గురికి అర సెంటు చోప్పున మూడు ఇంటి పట్టాలు 2020వ సంవత్సరం లో ఇచ్చారని వారు తెలిపారు. కొందరు వ్యక్తులు తమ గుడిసెల వద్దకు వచ్చి దౌర్జన్యం చేస్తు వస్తువులను బయటకు పంపిస్తున్నారని పుల్లమ్మ తెలిపారు. తమకు ఎలాంటి ఆధారం లేదని జిల్లా అధికారులు తమకు న్యాయం చేయాలని కోరారు. ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు గోపి మాట్లాడుతూ దౌర్జన్యం చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కొట్టాల విషయం కోర్టులో ఉందని ఎలా ఖాళీ చేయిస్తారని ఆయన ప్రశ్నించారు

# కె ఎస్ ఆర్,ఆర్గానిక్,ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం,






పాణ్యం, ప్రతినిధి ఫిబ్రవరి,20, ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్థానిక పాణ్యం మండలంలోని బలపనూరు మెట్ట వద్ద కె యస్ ఆర్, ఆర్గానిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు అందించాలానే సంకల్పంతో ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా కేఎస్ఆర్ ఆర్గానిక్ ప్రోపరేటర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ తమ సొంతనిధులతో సుధీర ప్రాంతాల నుండి కాలి నడకతో శ్రీశైలానికి వెళ్ళు శివ స్వాములకు భక్తులకు, ఉచితంగా సంబంధించిన మందులు, డాక్టర్ మధుసూదన్ తో శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనన్ని కె ఎస్ ఆర్ ప్రోపరేటర్ సుబ్బారెడ్డి కోరారు, కార్యక్రమంలో బాల స్వామి రెడ్డి, శ్రీధర్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్స్ టెన్నికాయిట్ క్రీడలో రాణించి విజయంతో తిరిగి రావాలి

### -క్రీడా దాత జి శ్రీధర్ రెడ్డి ప్రముఖ న్యాయవాది

కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 20 రిపబ్లిక్ న్యూస్ స్థానిక కర్నూల్ నగరంలోని రైల్వే స్టేషన్ దగ్గర కర్నూలు ఉమ్మడి జిల్లా సీనియర్స్ టెన్నికాయిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ న్యాయవాది జి శ్రీధర్ రెడ్డి క్రీడాదాత మాట్లాడుతూ స్త్రీ పురుషుల జట్లు పశ్చిమగోదావరి జిల్లాలోని చిట్యాల లో 48వ స్త్రీ పురుషుల రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని విజయంతో తిరిగి రావాలని విజయంతో తిరిగి వస్తే నగదు రూపంలో ఆర్థిక సాయం అందజేస్తామని ఆయన తెలిపారు . జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ కోటాను 2% నుండి 3% గా పెంచిందని విద్యార్థులు విద్యార్థి దశలోనే క్రీడలు రావడం వల్ల ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలిపారు. తర్వాత క్రీడా దుస్తులు క్రీడాకారులకు పంపిణీ చేశారు యువత సన్మార్గంలో నడవాలని క్రీడలు ఆడడం వలన క్రమశిక్షణ మంచి ఆరోగ్య అలవాట్లు వస్తాయని అప్పుడే దేశ రక్షణకు యువత ఉపయోగపడుతుందని తెలియజేశారు క్రీడాకారులకు విద్య ఉద్యోగాలలో ప్రశంస పదాలు ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా హాండ్ బాల్ కార్యదర్శి రుద్రారెడ్డి మరియు వ్యాయామ ఉపాధ్యాయులు గోకారి, సురేష్, జయ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.





# ఐవిఆర్ఎస్ (ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం), వాట్సాప్, క్యూఆర్ కోడ్ ల ద్వారా సేకరించిన ప్రజాభిప్రాయంపై ప్రతి నెల నివేదిక ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**






కర్నూలు, ప్రతినిధి ఫిబ్రవరి 20 (రిపబ్లిక్ న్యూస్) ఐవిఆర్ఎస్ (ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం), వాట్సాప్, క్యూఆర్ కోడ్ ల ద్వారా సేకరించిన ప్రజాభిప్రాయంపై ప్రతి నెల నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మండల స్పెషల్ అధికారులను ఆదేశించారు.. గురువారం సాయంత్రం పర్సెప్షన్ ట్రాకింగ్, ఇంటర్మీడియట్ పరీక్షలు, %౹ా%4 సర్వే అంశాలపై కలెక్టర్ మండల ప్రత్యేక అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్సెప్షన్ ట్రాకింగ్ కి సంబంధించిన అంశాల పై ఈరోజు చీఫ్ సెక్రటరీ జిల్లా కలెక్టర్ లకు దిశా నిర్దేశాలు ఇచ్చారన్నారు.. ఈ అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి గారే స్వయంగా సమీక్ష నిర్వహిస్తున్నారన్నారు. పర్సెప్షన్ ట్రాకింగ్ కి సంబంధించి కొని ఫీల్డ్ లను ఎంచుకొని ఐవిఆర్ఎస్ (ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం), వాట్సాప్, క్యూఆర్ కోడ్ ల ద్వారా ప్రజల నుండి అభిప్రాయాలను సేకరిస్తున్నారన్నారు.. మొదటి వారంలో పెన్షన్ పంపిణీ, అన్న క్యాంటీన్, ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్, మహిళలపై నేరాలు విషయాల పై ఐవిఆర్ఎస్ (ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం) ద్వారా ప్రజలకు కొన్ని ప్రశ్నలను అడిగి వారి నుండి ఫీడ్ బ్యాక్ తీసుకుంటారన్నారు..నెగిటివ్ ఫీడ్ బ్యాక్ పై కారణాలు కనుక్కొని వాటిని రెక్టిపై చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మండల స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు.. 2వ వారంలో రెవెన్యూ సర్వీసులు, ఆసుపత్రి సర్వీసులు, మున్సిపాలిటీ సర్వీసులు, టెంపుల్ లో కల్పించే వసతుల పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఫీడ్ బ్యాక్ తీసుకుంటారన్నారు .. 3వ వారంలో రేషన్, పంచాయతీ సర్వీసులు, ఏపీఎస్ఆర్టీసీ సర్వీస్ ల మీద, 4 వ వారంలో ఎలక్ట్రిసిటీ, ఇసుక, లిక్కర్, కమోడిటీ ఫెసిలిటీస్ ల మీద ఫీడ్ బ్యాక్ తీసుకుంటారన్నారు .నెగిటివ్ ఫీడ్ బ్యాక్ ఇచ్చిన ప్రజల ఫోన్ నెంబర్ లను, వివరాలను కూడా ఇవ్వడం జరుగుతుందనీ, మండల స్పెషల్ అధికారులందరూ మండల స్థాయిలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసుకొని సంబంధిత వారికి కాల్ చేసి నెగిటివ్ ఏ అంశంలో చెప్పారు? ఎక్కడ సమస్యలు ఉన్నాయి? సంబంధిత వాటినన్నిటిని తెలుసుకొని అక్కడికి వెళ్లి ప్రదేశాలను తనిఖీ చేసి నివేదికలను తయారు చేయాల్సి ఉంటుందన్నారు.. ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి ఒకటో తేదీ నుండి జరుగుతున్నాయన్నారు.. మండలాలలో ఉన్న అన్ని పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ లను కలెక్టర్ ఆదేశించారు.. అదే విధంగా డిఆర్ఓ, ఆర్ఐఓ లు చెక్ లిస్ట్ ను ఇస్తారని వాటిని పూర్తి చేసి ఇవ్వాలని కలెక్టర్ మండల స్పెషల్ అధికారులను ఆదేశించారు..%౹ా%4 సర్వే ద్వారా ప్రతి గ్రామంలో ఆర్థికంగా వెనుకబడిన 20 శాతం మంది ప్రజలను గుర్తించడం జరుగుతుందని, ప్రతి గ్రామంలో ఆర్థికంగా బాగా స్థిరపడిన 10 శాతం మంది ప్రజలను కూడా సర్వే చేసి, ఈ 10 శాతం మంది ఆర్థికంగా వెనుకబడిన వారికి సహకారం అందిస్తారన్నారు..ఈ సర్వే అంశాలను కూడా సమీక్ష నిర్వహించుకోవాలని మండల స్పెషల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా అధికారులు, మండల స్పెషల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## సమగ్ర విద్యా సాంకేతిక కేంద్రంగా వర్చువల్ స్టూడియో"

**కెరీర్ గైడెన్స్ వ్యక్తిత్వ వికాసం, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు కోచింగ్ కేంద్రంగా ఉండాలి. -జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా**









కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 20:(రిపబ్లిక్ న్యూస్) నగరంలోని వర్చువల్ స్టూడియోను సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ రంజిత్ భాష తెలిపారు. గురువారం ఎస్బిఐ కాలనీలోని వర్చువల్ స్టూడియో ను జిల్లా విద్యాధికారి ఎస్. శ్యామ్యూల్ పాల్ తో సందర్శించిన ఆయన పలు సూచనలు ఇచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని వర్చువల్ స్టూడియోను సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ పేర్కొన్నారు. వేసవిలో కంప్యూటర్ శిక్షణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని శిక్షణకు సంబంధించి స్కిల్ డెవలప్మెంట్ సంస్థతో అనుసంధానం చేసి నైపుణ్యాలను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రాథమిక స్థాయి నుంచే కంప్యూటర్ లో పరిజ్ఞానం అందించే లక్ష్యంగా ఈ కేంద్రం పనిచేస్తుందని అన్నారు. ఇందులో కోర్సు చేసిన వారికి స్కిల్ డెవలప్మెంట్ సంస్థ సర్టిఫికెట్ అందిస్తుందని అన్నారు. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు విద్యార్థులకు వేసవి సెలవులను వినియోగించుకునేలా కోర్సులకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. వేసవిలో నిర్వహించాల్సిన తరగతులను, కోర్సులను, వాటి కాలపరిమితి అంశాలను పొందు పరచాలన్నారు . వీటితో పాటు కెరీర్ గైడెన్స్ వ్యక్తిత్వ వికాసం, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు కోచింగ్ కేంద్రంగా ఉండాలన్నారు. వాటికి సంబంధించిన ఆడియో, వీడియో విజువల్స్ అన్నింటిని సిద్ధం చేసి ఉంచాలన్నారు. ఈ విద్యా, ఉద్యోగ సాధనకు సాంకేతిక కేంద్రంగా పనిచేస్తుందని అన్నారు. వీటికి సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేయాలని డీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో డిఇఓ శామ్యూల్ పాల్, మున్సిపల్ %ాజు% రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**గత వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగాలు లేక నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు**

**సీ.ఎం చంద్రబాబు జాబ్ మేళాలు నిర్వహిస్తూ ఉద్యోగాలు కల్పిస్తున్నారు.ఎం.పి బస్తిపాటి నాగరాజు**



కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 20 (రిపబ్లిక్ న్యూస్): రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. కర్నూలు జిల్లా ఆలూరు లో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎం.ఎల్.ఏ రామాంజనేయులు తో కలిసి ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎం.పి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగాలు లేక నిరుద్యోగ యువత తీవ్ర కష్టాలు పడ్డారని మండిపడ్డారు.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీ.ఎం. చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా జాబ్ మేళా లు నిర్వహిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు, కార్పొరేషన్ల ద్వారా చేయుతనిస్తూ ఉపాధి ని కలిపిస్తున్నారన్నారు..తాను కూడా గతంలో ఉద్యోగం కోసం అనేక కష్టాలు పడ్డానని, జాబ్ మేళలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు...ఇక వెనుకబడిన ఆలూరు అభివృద్ధి పై ముఖ్యమంత్రిని పలు సార్లు కలిసి విన్నవించానని, ఆలూరు ను అన్ని విధాల అభివృద్ధి పరుస్తామని ఎం.పి నాగరాజు తెలిపారు...ఈ కార్యక్రమంలో ఆలూరు టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి వీరభద్ర గౌడ్, రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప , టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# భూముల క్రమబద్ధీకరణకు ఇలా దరఖాస్తు చేసుకోండి

**"రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కర్నూలు."**



కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 20 రిపబ్లిక్ న్యూస్
మీసేవ, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తుల స్వీకరణకు రంగం సిద్ధం వేగంగా, ప్రామాణికమైన విధానాన్ని అందుబాటులోకి తెచ్చిన రెవిన్యూ యంత్రాంగం
డివిజన్ లో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఎంతోమంది నిరు పేదలకు లబ్ధి చేకూరనుంది. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఈజీగా క్రమబద్ధీకరణ చేసుకునేందుకు అవకాశం దక్కింది. ఈ పథకానికి సంబంధించి మీ సేవ కేంద్రాలు, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకునే విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. జిఓ నెంబర్ 30ని అనుసరించి ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం 2025 పేరిట భూముల క్రమబద్ధీకరణ చేపడతామని, ఈ సంవత్సరం డిసెంబరు 31 వరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. క్రమబద్ధీకరణ పట్టాలను మహిళల పేరిట మాత్రమే జారీ చేస్తామన్నారు.క్రమబద్ధీకరణకు మేరకు లబ్ధిదారులకు పట్టా, కన్వేయన్స్ డీడ్ అందజేసిన రెండేళ్ల తర్వాత యాజమాన్య హక్కులు జారీ చేస్తామని వివరించారు. తమ పూర్తి వివరాలను నిర్ధశించిన ధృవీకరణ పత్రాలతో మీసేవ ద్వారా అప్ లోడ్ చేయవలసి ఉంటుందన్నారు. 2019 అక్టోబరు 15ను ప్రమాణిక తేదీగా తీసుకుని ఆతేదీ కంటే ముందు ఆక్రమణలలో ఉన్న భూములను నిబంధనలు అనుసరించి క్రమబద్ధీకరిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు ఆదేశాల మేరకు సిసిఎల్ఎ అధికారులు అత్యంత వేగంగా, ప్రామాణిక మైన దరఖాస్తు విధానాన్ని మీసేవ ద్వారా అందుబాటులోకి తీసుకు వచ్చారు. 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని, రిజిస్ట్రేషన్ ఫీజు సైతం చెల్లించక్కర్లేదని తెలిపారు. దారిద్రరేఖకు దిగువను ఉండి 151 నుండి 300 గజాల లోపు అక్రమణలకు బేసిక్ ధరలో 15 శాతం, రిజిస్ట్రేషన్ ఫీజులో 50 శాతం చెల్లించాలి. దారిద్రరేఖకు ఎగువన ఉన్న వారు పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. 300 నుండి 450 గజాల పరిధిలో బిపిఎల్ కుటుంబాల వారు వందశాతం బేసిక్ ధర, 50 శాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. ఇదే విభాగంలో దారిద్రరేఖకు ఎగువన ఉన్న వారు 200శాతం బేసిక్ ధర, పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు కట్టవలసి ఉంటుంది. 450 గజాలకు మించిన అక్రమణలో ఎవరు ఉన్నప్పటికీ బేసిక్ ధరకు ఐదు రెట్లు, వందశాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి క్రమబద్ధీకరించుకోవలసి ఉంటుంది. అందుకు సిద్దంగా లేకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. లే అవుట్ స్థలాలు, కాలువలు, నదీ ప్రవాహ గట్లు, మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్‌లో నిర్దేశిత స్థలాలు, జలవనరులకు సంబంధించిన స్థలాల్లో క్రమబద్ధీకరణ చేయబోరన్నారు. లబ్ధిదారులు, కుటుంబసభ్యులు ఐటీ చెల్లింపుదారై ఉండకూడదని, నాలుగు చక్రాలు వాహనం ఉండకూడదని జయలక్ష్మి స్పష్టం చేసారు. గరిష్ఠంగా గ్రామాల్లో నెలకు రూ. 10,000, పట్టణాల్లో నెలకు రూ.14,000 ఆదాయం ఉన్నవారు దీనికి అర్హులుగా నిర్ణయించగా, నెలకు రూ.300లోపు విద్యుత్తు ఛార్జీల చెల్లింపు ఉండాలన్నారు. మెట్ట, మాగాణి కింద కలిపి 10 ఎకరాలకు మించకూడదు. ఆర్‌సీసీ రూఫ్/ఆస్‌బెస్టాస్ రూఫ్‌తో ఇటుక గోడలతో నిర్మాణాన్ని పరిగణన లోకి తీసుకుంటామని జయలక్ష్మి వివరించారు. ఆస్తిపన్ను చెల్లింపు, విద్యుత్తు బిల్లు, వాటర్ బిల్లులను పరిగణనలోకి తీసుకుంటామన్నారు.ఇప్పటికే స్వీకరించి, పెండింగులో ఉన్న దరఖాస్తులనూ పరిగణనలోకి తీసుకుంటామని, తహసీల్దార్ల పర్యవేక్షణలో గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది ఆక్రమణలు జరిగిన ప్రాంతాలు పరిశీస్తారన్నారు. అనంతరం అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాను గ్రామ,వార్డు కార్యాలయాల్లో ప్రదర్శిస్తారని, అభ్యంతరాలు స్వీకరించి తహసీల్దార్లు తుది జాబితాను ఆర్‌డీఓకు పంపిస్తారన్నారు. సబ్ డివిజన్ లెవెల్ అప్రూవల్ కమిటీ ప్రకటించిన అర్హుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే జాయింట్ కలెక్టర్‌కు 30 రోజుల్లోగా అప్పీలు చేసుకోవచ్చన్నారు. అర్హుల జాబితా ఖరారైన తర్వాత ఆ వివరాలను తహసీల్దార్లు ఆ ప్రాంత సబ్-రిజిస్ట్రార్లు, జిల్లా రిజిస్ట్రార్లకు పంపుతారని, చివరి నిమిషం వరకు వేచి చూడకుండా అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని రెవిన్యూ డివిజన్ ఆఫీసర్ కర్నూలు కోరారు.

# చిన్నా కుటుంబానికి అండగా ఉంటాం

**టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కూడా చైర్మన్ సోమిశెట్టి**

- **ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో సంస్మరణ సభ**
- **హాజరైన జర్నలిస్టులు, తల పార్టీల నేతలు**
- **ఘనంగా నివాళులు అర్పించిన జర్నలిస్టులు, నేతలు**

కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 20(రిపబ్లిక్ న్యూస్)
ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి స్టాఫ్ కెమెరామెన్ చిన్న కుటుంబానికి అండగా ఉంటామని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన చిన్నాకు గురువారం ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశ మందిరం నందు సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభకు ఐజేయూ నాయకులు కే కొండప్ప అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి స్టాఫ్ కెమెరామెన్ గా పనిచేసిన తీరు అభినందనీయమన్నారు. కంపెనీ ఏ నిర్ణయం చెప్పినా ఆ నిర్ణయం ప్రకారం పగలనక, రాత్రనక కష్టపడేవారన్నారు. తమ పార్టీ అధినేత చంద్రబాబు ప్రజాగళం భాగంగా జిల్లాకు వచ్చినప్పుడు గానీ, యువనేత నారా లోకేష్ చేపట్టిన ఇవ్వగలం పాదయాత్రలో గాని చిన్న చేసిన పనితీరు అందరికీ ఆదర్శనీయమన్నారు. 43 రోజులపాటు నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రలో పగలు, రాత్రి కవరేజ్ చేశాడని, ఒంటి చేత్తో లైవ్ కవరేజ్ ఇచ్చిన ఘనత కూడా చిన్నాకే దక్కుతుందన్నారు. అయితే విధి ఆడిన వింత నాటకంలో అతి చిన్న వయసులోనే గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. పార్టీ కార్యక్రమంలో నిత్యం నవ్వుతూ.. అందరి నవ్విస్తూ సంతోషంగా ఉండే చిన్న తిరిగిరాని లోకాలకు వెళ్లారంటే నమ్మబుద్ధి కావడం లేదన్నారు. కరోనా వ్యాక్సిన్ వల్ల చాలామందికి గుండె సంబంధిత వ్యాధులు వస్తున్నాయని, ప్రతి ఒక్కరు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వైద్య పరంగా ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తమకు ఫోన్ చేసే జర్నలిస్టులకు మెరుగైన వైద్యం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. కనుక జర్నలిస్టులు ఆరోగ్యం విషయంలో ఎప్పటికీ అశ్రద్ధ చేయొద్దని సూచించారు. చిన్న మన మధ్య లేరని, ఇక ఎప్పటికీ తీసుకురాలేమని చెప్పారు. కుటుంబ సభ్యులు కూడా గుండె ధైర్యంతో జీవించాలని సూచించారు. చెప్పిన ఒక పిలుపుతో జిల్లా టిడిపి ఎమ్మెల్యేలు, నేతలు స్పందించి చిన్న కుటుంబానికి అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తరపున అందరం కలిసి చిన్న కుటుంబానికి రూ.6 లక్షల మేర ఇస్తున్నట్టు ఆయన ప్రకటించారు. అలాగే ఇద్దరు పిల్లలకు ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ అధికారులతో మాట్లాడి అక్కడే చేర్పించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే వారికి ఉండడానికి ఇల్లు కూడా శాంక్షన్ చేయిస్తామన్నారు. భార్యకు ఏదో ఒక విభాగంలో ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు.. ఇంతటి మంచి





కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఏపీయూడబ్ల్యూజే నాయకులకు, ఆంధ్రజ్యోతి సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. అనంతరం చిన్నాకు కుటుంబానికి రూ.50వేల నగదు అందజేశారు. మిగిలిన మొత్తాన్ని పిల్లల పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేస్తామని చెప్పారు. అలాగే ఆంధ్రజ్యోతి జిల్లా సిబ్బంది రూ.1.35 లక్షలు, ఏపీయూడబ్ల్యూజే తరపున రూ.50 వేలు, రాయలసీమ జర్నలిస్టులో వెల్ఫేర్ సొసైటీ తరపున రూ.5 వేలు, సేవీఆర్ ఛానల్ సిబ్బంది తరపున రూ.5 వేలు చిన్న కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగేశ్వరరావు యాదవ్, కేవీ సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి, మాజీమంత్రి కేఈ ప్రభాకర్ తనయుడు కేఈ రుద్రఫని గౌడ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముంతాజ్ బేగం, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ధరూర్ జేమ్స్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సత్రం రామకృష్ణుడు, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్.వి సుబ్బయ్య, జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్ రాజు, కోశాధికారి అంజి, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కన్వీనర్ హరికిషన్, ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ లక్ష్మన్న, ఎడిషన్ ఇంచార్జ్ నవీన్ కుమార్ నాయుడు, నంద్యాల బ్యూరో ఇంచార్జ్ గోపాల్, ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ సుంకన్న, ఆంధ్రజ్యోతి సర్కులేషన్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, యాడ్స్ మేనేజర్ గోపాల్, టీవీ5 స్టాఫ్ రిపోర్టర్ సురేష్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర సమితి సభ్యులు మధు, జిల్లా సహాయ కార్యదర్శి శివ, అవినాష్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిరంజీవి, దిశా బ్యూరో నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు రామస్వామి, జిల్లా వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు స్నేహల్, కిరణ్, వీడియో జర్నలిస్టులు సూర్య బాబు, ఫోటోగ్రాఫర్స్ రఫీ, ఆంధ్రజ్యోతి సిబ్బంది, ఏపీయూడబ్ల్యూజే నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వంగ మహేందర్ రెడ్డి గోడ గడియారాలకు ఓట్లు రాలవు



- ఆయన టీచర్ జాబ్ వద్దనుకోని రియల్టర్ అయిండు
- ఉపాధ్యాయ వృత్తే వద్దనుకున్న ఆయన.. టీచర్ల ఓట్లు ఎలా అడుగతడు
- రియలెస్టేట్ బ్రోకర్ ప్రలోభాలకు టీచర్లు తలొగ్గుతారా
- పీఆర్టీయూ నాయకత్వం అవినీతిలో కూరుకుపోయింది
- వంగ మహేందర్ రెడ్డిపైసంచలన కామెంట్స్ చేసిన రఘోత్తం రెడ్డి

**తాజా మాజీ ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి ఎక్స్ క్లూజివ్ ఇంటర్వ్యూ**

**అదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 19( రిపబ్లిక్ న్యూస్)**

**కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి పంచే గోడ గడియారాలకు టీచర్ల ఓట్లు రాలవని, ఉపాధ్యాయుల విలువలను తగ్గిస్తున్న ఆయనకు ఎవరూ ఓటు వేసే ప్రసక్తి లేదని తాజా మాజీ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి అన్నారు. పీఆర్టీయూ నాయకత్వం మొత్తం అవినీతిలో కూరుకుపోయిందని, ఆ సంఘ నాయకులను టీచర్లు ఎవరూ నమ్మడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు తాజాగా ఆయన ఓ యూట్యూబ్ చానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూ వైరల్ గా మారింది. ఇంటర్వ్యూలోని ప్రధాన అంశాలు.. ఆయన మాటల్లోనే..**

"పీఆర్టీయూలో అక్రమ మార్గంలో సంఘ అధ్యక్షుడిగా అయిన ఓ వ్యక్తి వల్ల పీఆర్టీయూ వరుస ఓటములపాలవుతున్నది. ఆ అధ్యక్షుడి తీరు వల్ల ఆరు సంవత్సరాల క్రితం వరంగల్ స్థానం టీచర్స్ ఎమ్మెల్సీలో మేము ఓడిపోవాల్సి వచ్చింది. అంతేకాదు రెండేండ్ల కింద మహబూబ్ నగర్ రంగారెడ్డి హైదరాబాద్ స్థానంలో పీఆర్టీయూ అభ్యర్థి ఓడిపోవడానికి కారణం కూడా అతనే. వాళ్లు ఓడిపోయినప్పుడు మాకు అర్థం కాలేదు.. కానీ ఇప్పుడు ఒక్కొక్క విషయాలు బయటపడుతున్నాయి. మీడియా ద్వారా వెలుగులోకి వస్తున్నాయి. సంఘానికి సంబంధించిన స్థలాన్ని రూ.10 కోట్లకు అమ్ముకున్నాడని, కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ టీచర్ ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చేందుకు రూ.15 కోట్లు తీసుకున్నడని, పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోస్టు ఖాళీ అయినప్పుడు నియమించేందుకు రూ.50 లక్షలు తీసుకున్నాడని ఇలా అనేక అక్రమాలకు పాల్పడ్డట్టుగా ఇప్పుడు వెలుగులోకి వస్తున్నాయి. ఆయన కూడా ఇప్పుడు నల్గొండ వరంగల్ ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ బరిలో ఉన్నారు."

"నల్గొండ ఖమ్మం వరంగల్ స్థానం నుంచి టీచర్స్ ఎన్నికల బరిలో ఉన్న పీఆర్టీయూ అధ్యక్షుడు కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి దగ్గర రూ.15 కోట్లు తీసుకొని ఆయనకు పీఆర్టీయూ మ్యాండేట్ ఇచ్చాడు. ఆ వచ్చిన డబ్బులతో ఆయన నల్గొండ స్థానం నుంచి పోటీ చేస్తున్నాడు."

"నేను పీఆర్టీయూ భవనానికి రెండెకరాల స్థలం ఇస్తా.. పెద్ద బిల్డింగ్ కడతానని వంగ మహేందర్ రెడ్డి ప్రచారం చేస్తున్నాడు. నేను సిద్దిపేట జిల్లా పీర్టీయూ మిత్రులను అడుగుతున్నది ఒక్కటే.. ఆ స్థలమేదో ఎమ్మెల్సీ ఎన్నికల కంటే ముందే రిజిస్ట్రేషన్ చేయాలని ఆయనను అడగండి. బిల్డింగ్ తర్వాత కట్టుకోవచ్చు."

"టీచర్ ను తక్కువ చేసి.. రియలేస్టేట్ వ్యాపారం చేసి డబ్బు సంపాదించిన వంగ మహేందర్ రెడ్డి సిగ్గుపడాలి. ఉపాధ్యాయుడు అంటే తెల్వది. సమస్య అంటే తెల్వది.. సమస్యను ఎలా పరిష్కరించాలో తెలియదు. ఉపాధ్యాయ వృత్తిలో సరిగా విధులు నిర్వర్తించడం లేదనే ఫిర్యాదు వచ్చినప్పుడు వంగ మహేందర్ రెడ్డి టీచర్ జాబ్ కు రాజీనామా చేశారు. ఆయన సమస్యను ఆయన పరిష్కరించుకోలేని వంగ మహేందర్ రెడ్డి.. "నేను ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తా" అని పెద్ద పెద్ద మాటలు చెప్తుంటే.. బాధనిపిస్తున్నది. "

"వంగ మహేందర్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెల్వడం కోసం బడి బడి తిరిగి200 రూపాయల గోడ గడియారం మా సార్లకు ఇస్తున్నడు. ఆబిడ్స్ రమేశ్ కంపెనీలో 6 వేల గడియారాలు కొన్నాడట. మా టీచర్లను ఆయన ఎట్లా ఊహిస్తున్నడో అర్థం కావడం లేదు. కానీ మా టీచర్లు సమాజ భవిష్యత్ దశ దిశను నిర్ణయించేటోళ్లు. ఇలాంటి రియల్టర్లను నమ్మరు."

"రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ మండలిలో ఉపాధ్యాయులకు అవకాశం కల్పిస్తే.. వంగ మహేందర్ రెడ్డి లాంటి రియల్టర్లు ఉపాధ్యాయ వ్యవస్థలోకి వచ్చి టీచర్ల విలువ తగ్గిస్తున్నారు. సంఘం కోసం, టీచర్ల సమస్యలపై పోరాటం చేసిన వ్యక్తులను కాదని, కోట్లు పెట్టి టికెట్ కొనుక్కొని ఎన్నికల్లో నిలబడితే.. టీచర్ల విలువ పెరుగుతదా తగ్గుతదా"

"వంగ మహేందర్ రెడ్డి తాను వీఎమ్మార్ ఫౌండేషన్ ద్వారా వెయ్యి స్కూళ్లకు సాయం చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నారు. ఇందులో వాస్తవం ఏమిటంటే.. పీఆర్టీయూ నుంచి వంగ మహేందర్ రెడ్డికి టికెట్ రాకముందే.. బడి బడి తిరిగి 210 రూపాయలకొక గోడ గడియారం పంచిండు. ఆయన గోడ గడియారం షాపులో ఉన్నప్పుడే నాకు సమాచారం వచ్చింది. టికెట్ రాకముందు 500 గడియారాలు కొన్నాడు. టికెట్ వచ్చాక 6 వేల గడియారాలు తీసుకున్నడు. ఇలా గోడ గడియారాలు పంచితే టీచర్ల ఓట్లు పడ్తాయా"

"వంగ మహేందర్ రెడ్డికి నిజంగా ఉపాధ్యాయ వృత్తిపై గౌరవం ఉండి ఉంటే.. పేద పిల్లలకు విద్యనందించాలనే గొప్ప ఆశయం ఉండి ఉంటే ఆయన ఉపాధ్యాయ వృత్తిని కాదనుకొని డబ్బుల కోసం రియలెస్టేట్ లోకి పోయేవాడు కాదు. ఉపాధ్యాయ వృత్తిపై, టీచర్ల సమస్యలపై అప్పుడు లేని ప్రేమ ఇప్పుడు ఎలా వస్తుంది రియలెస్ట్ లో డబ్బులు సంపాదించాలని, వీఎంఆర్, బీఎంఆర్ కాలేజీలను బాగు చేసుకోవాలని టీచర్ వృత్తికి రాజీనామా చేశాడే కానీ.. ఆయనకు ఉపాధ్యాయ వృత్తి అంటే తెల్వదు. పేద విద్యార్థుల కన్ సర్న్ తెల్వది. వాళ్ల కష్ట సుఖాల్లో పాలుపంచుకున్న పాపాన పోయిన వ్యక్తి కాదు."

"ఓటుకు రూ. 5 వేలు ఇస్తా, రూ.10 వేలు ఇస్తానని వంగ మహేందర్ రెడ్డి చెప్పుకుంటున్నడు. ఎన్నికల అఫిడవిట్ లో 1.19 కోట్ల మాత్రమే తన ఆదాయం అని ఎలా చెప్తాడు ఆయన ఎవరిని మోసం చేస్తున్నడు 30 వేల మందికి ఆయన రూ.10 వేల చొప్పున ఎలా ఇవ్వగలడు ఆ డబ్బు ఎక్కడిది ఉపాధ్యాయులంతా ఆలోచించి సరైన వ్యక్తి ఓటు వేస్తారు'

---

# అమ్మపాలే శ్రేష్ఠం అమ్మభాషే తుష్టం..



**స్పెషల్ కథనం (రిపబ్లిక్ న్యూస్)**

బిడ్డకు తల్లిపాలు శ్రేష్ఠము ఉన్నట్లే, మాతృభాషలో చదివితే భావ తుష్ట పెంపొందుతుంది. ఆలోచనత్మక పుష్టి పెరుగుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రాథమిక విద్యను మాతృభాషలో ప్రారంభిస్తే ఎదిగే కొద్దీ అన్యభాషలు నేర్చుకోవడం సులువవుతుందని యునెస్కో నిర్ధారించింది. ఈ సందేశాన్ని తెలుగువాళ్లు అందరూ అర్థం చేసుకోవాలి. పాలకులు పెడచెవిన పెడుతున్నారు. తెలుగు పేరు చెప్తే నేడు తప్పుగా భావిస్తున్న స్థితి వచ్చింది..

మాతృభాషలో చదువుకోవడానికి, మాతృభాషలో పాలన చేసుకోవడానికి మనకు ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలని 1913 లో ఆంధ్రోద్యమం ప్రారంభమైంది. కానీ నేడు మన కళ్ళముందే సజీవంగా సమాధి అవుతుంది. ఒక భాష ఒక జాతి ఉనికిని ప్రపంచానికి చాటుతుంది. కాబట్టి మాతృభాష పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా స్వీకరించాలి.

నేటి విద్యార్థులలో మాతృభాష పట్ల మమకారం కలిగించడంలో అధ్యయనం చేయడంలో వారి దృష్టిని మరల్చటంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనది.
ఎందుకంటే మనం మన ఉపాధ్యాయులు మనల్ని భాషాభిమానులుగా ప్రేరేపించడం వల్లే మనలో భాషాభిమానం సాహిత్య అభిరుచి అలబడ్డాయి.
...
అంతేకాకుండా భాషా ప్రేమికుల్లో ఎక్కువమంది ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారే కనిపిస్తారు. ముఖ్యంగా భాషా పండితులు భాషాభిమాన ప్రేరకులుగా ప్రజలను మాతృభాషను రక్షించే రక్షకులుగా గురుతార బాధ్యతను తీసుకోవాలి.

అంతేకాక నేటి కాలపు విద్యార్థులకు చరవాణి, కంప్యూటర్లు అందుబాటులోకి వచ్చాయి. అంతర్జాలములో బోధన అభ్యాసాలు మలిచే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తెలుగులో కూడా ఎంతో అందుబాటులోకి వచ్చింది. తెలుగులో చదివితే తెలుగు బిడ్డకు జ్ఞానం ఎక్కువగా అందుతుంది. మాతృభాష సాహిత్యాలపై సాంకేతిక ప్రభావాన్ని చర్చించవలసిన అవసరం ఉంది. ప్రపంచంలో సాంకేతిక విప్లవం తెచ్చిన మార్పుల్ని భాషా ప్రేమికులు రచయితలు విద్యార్థులు ఉపయోగించుకోవాలి. కంప్యూటర్లో కూడా తెలుగు వాడకం పెంచి భాషా సాహిత్యాల వ్యాప్తికి ప్రతి ఒక్కరూ కృషి చేయవలసిన అవసరం ఉంది.అంతర్జాలాన్ని ఉపయోగించుకొని మన భాషను రక్షించుకోవడానికి మన సాహిత్యాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి సాంకేతి నిపుణులే కాదు రచయితలు కూడా ప్రయత్నాలు కొనసాగించాలి. సాంకేతికత ద్వారా భాషా పరిరక్షణ అనేది ఈనాటి యుగములో చాలా ఉపయోగకరమైన విషయం. ఇది ఒక నినాదం మాత్రమే కాదు విధానమని కూడా ఆలోచించండి. అంతర్జాలం ద్వారా భాషా బోధన ఇప్పుడు సులభం అయింది.తెలుగు రచయితలు చాలామంది సొంత వెబ్ సైట్లు ద్వారా బ్లాగుల ద్వారా తమ సాహిత్యాన్ని అంతర్జాలంలో భద్రపరుచుకుంటున్నారు. తద్వారా వారి రచనలకు అంతర్జాతీయ ప్రాచుర్యం లభిస్తుంది. అలాగే వాట్సాప్ ఫేస్బుక్ ట్విట్టర్ వగైరా ప్రసార మాధ్యమాల ద్వారా సాహిత్యాన్ని సుసంపన్నం చేసుకుంటున్నారు.

కాబట్టి కాలానుగుణంగా మాతృభాషను రక్షించుకుంటూ మన పిల్లలకు సంస్కృతి సంప్రదాయాలు చరిత్రను పరిచయం చేసుకుంటూ భావితరాలకు వారసత్వంగా మాతృభాషలు అందించవలసిన బాధ్యత ముఖ్యంగా ప్రతి తల్లిదండ్రుపైన ఉపాధ్యాయుల పైన ఉన్నదని గ్రహించి, మాతృభాష అభివృద్ధి అందరూ కృషిచేసి తరగతి ఆస్తిల అందిద్దాం..



కొప్పుల ప్రసాద్(: రచయిత),

---

# పాఠశాలల సమగ్ర అభివృద్ధిలో పూర్వవిద్యార్థుల భాగస్వామ్యం ఉండాలి

**వారిని స్కూల్ మెంటార్లుగా వినియోగించుకోవాలి: నారా లోకేశ్**
**ఉపాధ్యాయులకు ప్రస్తుతమున్న 45 యాప్‌ల స్థానంలో ఒకటే యాప్ ఉండాలన్న మంత్రి**
**పెద్ద పాఠశాలల్లో ఎస్టేట్ మేనేజర్స్ వ్యవస్థ ఉండాలన్న నారా లోకేశ్**
**పాఠశాల విద్యాశాఖకు సంబంధించి ఒకటే డ్యాష్ బోర్డ్ ఉండాలన్న మంత్రి**
**పాఠశాల విద్య, సమగ్ర శిక్షపై సమీక్షలో మంత్రి నారా లోకేశ్ ఆదేశాలు**



అమరావతి ఫిబ్రవరి 20( రిపబ్లిక్ న్యూస్) : ఆంధ్రప్రదేశ్ విద్యా నమూనాలో భాగంగా పూర్వ విద్యార్థులు, పూర్వ విద్యార్థి సంఘాలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని కాంక్షించే వారిని స్కూల్ మెంటార్లుగా వినియోగించుకునే వ్యవస్థను రూపొందించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో పాఠశాల విద్యా, సమగ్ర శిక్షపై మంత్రి సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ముందుకొచ్చే దాతలకు ఆయా పాఠశాలల సమగ్ర సమాచారం, మౌలిక వసతుల అవసరాలను తెలియపరిచి, నేరుగా పాఠశాలలు, కళాశాలలకే దాతల విరాళాలు అందే వ్యవస్థను రూపొందించాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలు, నిధుల వినియోగం, వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌పై సమావేశంలో కూలంకుషంగా చర్చించారు. అదే విధంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేసి కంప్యూటర్ ల్యాబ్‌లు, స్టెమ్ ల్యాబ్‌లు, పాఠశాల లైబ్రరీలను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.
ఉపాధ్యాయులకు ఇప్పుడు 45 యాప్‌ల స్థానంలో ఒకే యాప్‌ను తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. ఉపాధ్యాయులు కేవలం బోధన, హాజరు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై ఎక్కువ సమయం కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెద్ద పాఠశాలల్లో ఎస్టేట్ మేనేజర్స్ వంటి వ్యవస్థను తీసుకురావాలని, క్లస్టర్ స్థాయిలో సీఆర్పీలను వినియోగించుకోవాలని సూచించారు. పాఠశాల విద్యాశాఖకు సంబంధించి అన్ని అంశాలు ఏకీకృతం చేసి ఒకే డాష్ బోర్డ్ రూపొందించాలన్నారు.మంత్రి నుంచి క్షేత్రస్థాయి వరకు లాగిన్‌లు రూపొందించి, ఒకే సమాచారాన్ని పదేపదే సేకరించే పద్ధతికి స్వస్తి పలకాలని, ఉపాధ్యాయుల సమయాన్ని విద్యార్థుల కోసం సద్వినియోగపరుచుకునేలా చూడాలని ఆదేశించారు. జీవో 117 ఉపసంహరణ తర్వాత మోడల్ ప్రైమరీ స్కూళ్లను గరిష్టస్థాయిలో ఏర్పాటుచేసి ఒక క్లాస్‌కు ఒక టీచర్‌ను కేటాయించాలని, క్రమంగా ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య తగ్గే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ వి.విజయ్ రామరాజు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా, సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విమానంలో చిరంజీవి పెళ్లి రోజు వేడుక..



మెగాస్టార్ చిరంజీవి, సురేఖ దంపతులు తమ వివాహ వార్షికోత్సవాన్ని విమానంలో ఘనంగా జరుపుకున్నారు. ఫ్లైట్ లో దుబాయ్ వెళ్తూ పెళ్లి రోజును ఇలా సెలబ్రేట్ చేసుకున్నారు. అక్కినేని నాగార్జున, అమల, నమ్రత శిరోద్కర్ తదితరులు ఆ విమానంలో ఉన్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను చిరు తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేయగా వైరల్‌గా మారాయి. “దుబాయ్ మార్గమధ్యంలో కొంతమంది ప్రియమైన స్నేహితులతో విమానంలో మా వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకున్నాం. సురేఖ నా కలల జీవిత భాగస్వామి. ఆమె లాంటి సతీమణి దొరకడం నేను చాలా అదృష్టవంతుడిని అని భావిస్తున్నా. ఆమె నా బలం. ఆమె ఉనికి నిరంతరం ఓదార్పునిస్తుంది. అద్భుతమైన ప్రేరణనిస్తుంది. ఆమె నా మోటివేటర్. థ్యాంక్యూ సోల్‌మేట్. మీ అద్భుతమైన శుభాకాంక్షల కోసం స్నేహితులు, అభిమానులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులందరికీ ధన్యవాదాలు! ఆశీర్వదించండి!” అంటూ చిరు ‘ఎక్స్’ (ట్విట్టర్) వేదికగా పోస్ట్ పెట్టారు

# క్షమించండి..

## ఇకపై నా సినిమాల్లో అసభ్యత ఉండదు : విశ్వక్ సేన్



తన నటన, దర్శకత్వంతో మల్టీ టాలెంటెడ్ హీరోగా పేరు తెచ్చుకున్నాడు విశ్వక్ సేన్. సినిమా సినిమాకీ భిన్న కథలను ఎంచుకుంటూ, కొత్త కొత్త ప్రయోగాలు చేస్తూ కెరీర్ లో ముందుకెళ్తున్న మాస్ కా దాస్ విశ్వక్ సేన్ రీసెంట్ గా లైలా సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. రామ్ నారాయణ్ దర్శకత్వం వహించిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయింది. షైన్ స్క్రీన్స్ బ్యానర్ లో సాహు గారపాటి నిర్మించిన ఈ సినిమాలో విశ్వక్ లేడీ గెటప్ లో కనిపించాడు. ఈ సినిమా ప్రమోషన్స్ లో లైలా సినిమాపై నమ్మకంతో విశ్వక్ ఎంతో కాన్ఫిడెంట్ గా సినిమా అందరినీ అలరిస్తుందని చెప్పాడు. ట్రైలర్ చూసి మూవీలో అడల్ట్ కంటెంట్ ఎక్కువగా ఉందేమో కదా అని ప్రమోషన్స్ లో అడిగితే అలాంటిదేమీ లేదని, థియేటర్లలో ప్రతి ఒక్కరూ లైలా మూవీ చూసి ఎంజాయ్ చేస్తారని చెప్పాడు. కానీ తీరా సినిమా థియేటర్లలోకి వచ్చాక లైలా సినిమా చూసిన ప్రతీ ఒక్కరూ ఆ సినిమా గురించి తిట్టే వాళ్లే. విశ్వక్ కెరీర్లోనే లైలా బిగ్గెస్ట్ డిజాస్టర్ మూవీ అని, అసలు ఇలాంటి అసభ్యకర సినిమాను ఎలా తీశావని సోషల్ మీడియాలో అందరూ విశ్వక్ పై మండిపడ్డారు కూడా. లైలా సినిమా అందరినీ నిరాశకు గురి చేసిన నేపథ్యంలో హీరో విశ్వక్ సేన్ అభిమానులకు ఓ బహిరంగ లేఖ రాశాడు. ఇటీవల “నా సినిమాలు అందరూ కోరుకున్న స్థాయికి చేరుకోలేకపోయాయి. నా చివరి సినిమాకు వచ్చిన నిర్మాణాత్మక విమర్శను పూర్తిగా అంగీకరిస్తున్నాను. నన్ను నమ్మి, నా ప్రయాణాన్ని మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ.. నా అభిమానులకు, నాపై ఆశీర్వాదంగా నిలిచినవారికి హృదయపూర్వక క్షమాపణలు. నా ప్రాధాన్యం ఎప్పుడూ కొత్తదనం తీసుకురావడమే, కానీ ఆ ప్రయత్నంలో మీ అభిప్రాయాలను నేను గౌరవిస్తున్నాను. ఇక పై, నా ప్రతి సినిమా క్లాస్ లేదా మాస్ అయినా సరే, అసభ్యత ఉండదు” అని విశ్వక్ రాసుకొచ్చాడు. దాంతో పాటూ “నేను ఒక చెడు సినిమా తీస్తే, నన్ను విమర్శించే హక్కు పూర్తిగా మీకు ఉంది. ఎందుకంటే, నా ప్రయాణంలో ఎవ్వరూ లేని సమయంలో నన్ను ప్రేమతో ముందుకు నడిపించింది మీరు. నా కెరీర్ ప్రారంభం నుంచి నేను ఎంచుకున్న కథలను మీరు ఎంతగా ప్రేమించారో తెలుసు. ఇక పై కేవలం సినిమా మాత్రమే కాదు, నా ప్రతి సన్నివేశం కూడా మీ మనసుకు తగిలేలా ఉండాలని నిర్ణయించుకున్నాను. అంతే కాకుండా, నా మీద విశ్వాసం ఉంచిన ప్రొడ్యూసర్స్, డిస్ట్రిబ్యూటర్స్ అందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను” అని విశ్వక్ తన మనసులోని భావాలను లెటర్ ద్వారా పంచుకున్నాడు. విశ్వక్ రాసిన ఆ లెటర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.



# విలాసం కాదు... సౌకర్యం ముఖ్యం: రకుల్

సినీ నటి రకుల్ ప్రీత్ సింగ్ బాలీవుడ్ నిర్మాత జాకీ భగ్నానీని పెళ్లాడి వైవాహిక బంధంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. కొద్దిమంది బంధుమిత్రుల సమక్షంలో వీరి పెళ్లి జరిగింది. పెళ్లికి వచ్చిన అతిథులు సెల్ ఫోన్లు వెంట తీసుకురావద్దనే కండిషన్ పెట్టారు. ఈ అంశంపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో రకుల్ స్పందించారు. పెళ్లి ఫొటోలు, వీడియోలు బయటకు వస్తాయనే భయంతో ఫోన్లను నిరాకరించామనే ప్రచారం జరిగిందని... అందులో వాస్తవం లేదని రకుల్ స్పష్టం చేశారు. వివాహ వేడుకను సింపుల్ గా జరపాలనుకున్నామని... అందుకే కొంతమంది సన్నిహితులను మాత్రమే పెళ్లికి ఆహ్వానించామని చెప్పారు. పెళ్లికి సంబంధించిన మధుర క్షణాలను అతిథులు కూడా ఆస్వాదించాలనే ఉద్దేశంతోనే ‘నో ఫోన్’ కండిషన్ పెట్టామని తెలిపారు. తన దృష్టిలో విలాసం కంటే సౌకర్యమే ముఖ్యమని అన్నారు. పెళ్లి తర్వాత ఫొటోలను తామే మీడియాకు విడుదల చేశామని తెలిపారు. సినిమాల విషయానికి వస్తే... రకుల్ తాజా చిత్రం ‘మేరే హస్బెండ్ కీ బీవీ’ ఈ నెల 21వ విడుదల

# ఛావాను రిజెక్టు చేసిన మహేష్‌బాబు



బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం ఛావా. రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించగా.. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించాడు. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ టాక్‌తో దూసుకెళుతుంది. ఇప్పటికే రూ.150 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.200 కోట్ల దిశగా దూసుకెళుతుంది. అయితే ఈ సినిమా కథ మొదట సూపర్ స్టార్ మహేశ్ బాబు దగ్గరికి వచ్చినట్లు తెలుస్తుంది. ఈ మూవీ దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ శంభాజీ పాత్ర కోసం మొదట మహేశ్ బాబు సంప్రదించినట్లు తెలుస్తుంది. అయితే ఈ ప్రాజెక్ట్ నచ్చని మహేశ్ రిజెక్ట్ చేశాడు. దీంతో చాలా రోజుల తర్వాత మళ్లీ ఇదే కథతో విక్కీ కౌశల్ దగ్గరికి వెళ్లగా విక్కీ ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. అయితే మహేశ్‌కి ఇలా సూపర్ హిట్ అయిన సినిమాలు రిజెక్ట్ చేయడం కొత్తేమి కాదు. ఇంతకుముందు కూడా మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన గజిని సినిమాను, అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమాను రానా నటించిన లీడర్, రణబీర్ కపూర్ హీరోగా వచ్చిన యానిమల్, ప్రభాస్ వర్షం, రవితేజ ఇడియట్, విజయ్ దళపతి నన్బన్, నాగ చైతన్య ఏ మాయ చేసావే, పూరీ జనగణమన (ప్రాజెక్ట్ స్టార్ట్ కాలేదు) తదితర సినిమాలను మహేశ్ రిజెక్ట్ చేశాడు.

# ఆసక్తి రేపుతున్న ఓదెల-2



టాలీవుడ్ మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం ఓదెల 2. సంపత్ నంది ప్రొడక్షన్ హౌజ్ నుంచి వస్తోన్న ఈ చిత్రానికి అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నాడు. ఓం నమ: శివాయ.. అంటూ తమన్నా శివశక్తి లుక్ ఇప్పటికే నెట్టింట పోస్టర్లు వైరల్ అవుతున్నాయని తెలిసిందే. ఈ చిత్రంలో తమన్నా మహదేవ్‌కు పరమభక్తురాలిగా, ఓదెల సద్గుణ రక్షకురాలిగా కనిపించనుంది. చాలా రోజుల తర్వాత ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్‌ను షేర్ చేశారు మేకర్స్. ఈ సినిమా ఖాతాలో అరుదైన ఫీట్ చేరనుంది. ఓదెల 2 టీజర్‌ను ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభ్ మేళాలో ఫిబ్రవరి 22న లాంచ్ చేయనున్నారు. ప్రఖ్యాత పుణ్యక్షేత్రంలో టీజర్ లాంచ్ చేసుకోబోతున్న తొలి ఇండియన్ సినిమాగా చరిత్రలో నిలిచిపోనుంది. ఈ లాంచ్ ఈవెంట్‌కు చిత్రయూనిట్, మేకర్స్ హాజరుకానున్నారు. మొత్తానికి దేశమంతా మహాకుంభ్ మేళావైపు చూస్తున్న నేపథ్యంలో అక్కడే టీజర్ లాంచ్ సినిమాపై అందరి అటెన్షన్‌ను తమవైపునకు తిప్పుకుంటోంది. ఈ చిత్రంలో వశిష్ఠ ఎన్ సింహా, హరిప్రియ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంపత్ నంది టీమ్ వర్క్స్ బ్యానర్, మధు క్రియేషన్స్‌పై తెరకెక్కిస్తున్నారు. కాంతార ఫేం అజనీష్ లోక్‌నాథ్ ఈ మూవీకి మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఓదెల 2 కోసం తమన్నా శివశక్తి రూపంలోకి ఎలా మారిందని తెలియజేస్తూ మేకింగ్ వీడియోను రిలీజ్ చేశారు మేకర్స్.

# దాదాపు పూర్తయిన వార్-2 షూటింగ్

## ఆగస్టు 25న ప్రేక్షకుల ముందుకు..



బాలీవుడ్ కథానాయకుడు హృతిక్ రోషన్ , టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం ‘వార్ 2’. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రానున్న ఈ స్పై థ్రిల్లర్ ఇది. ఈ చిత్రానికి రైటర్ గా పని చేస్తున్న అబ్బాస్ ఓ అప్‌డేట్ ఇచ్చారు. “వార్ 2’ షూటింగ్ దాదాపు పూర్తయింది. ఆగస్టు 25న విడుదలయ్యే అవకాశం ఉంది. ఆరోజు హృతిక్ రోషన్, ఎన్టీఆర్‌లను థియేటర్‌లో కలుద్దాం. ‘వార్ 2’లో డైలాగులన్నీ నేనే రాశాను. అందరికి నచ్చేలా ఉంటాయి. షారుక్‌ఖాన్, సిద్ధార్థ్ ఆనంద్‌ల కాంబోలో ఓ సినిమా ప్రారంభం కానుంది. ‘పఠాన్ 2’ కూడా సిద్ధమవుతోంది. ఈ రెండు సినిమాలకు రచయితగా వర్క్ చేస్తున్నాను. ” అని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అబ్బాస్ తెలిపారు. హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా తెరకెక్కిన చిత్రం ‘వార్’. ఈ స్పై థ్రిల్లర్ సూపర్‌హిట్ కావడంతోపాటు భారీ వసూళ్లు రాబట్టింది. సినిమాపై అంచనాలు ఉండటంతో దీనికి సీక్వెల్‌గా ‘వార్2’ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో ఎన్టీఆర్ రా ఏజెంట్‌గా నటించనున్నట్లు తెలుస్తోంది. గతంలో సల్మాన్ ఖాన్, హృతిక్ రోషన్, షారుక్‌ఖాన్‌లు ఏజెంట్ పాత్రల్లో నటించి మంచి విజయాన్ని అందుకున్నారు. వీటన్నింటికంటే భిన్నంగా ఎన్టీఆర్ పాత్ర ఉంటుందని వార్తలు వస్తున్నాయి. ఇటీవల ఎన్టీఆర్ ఓ షెడ్యూల్ చేసి వచ్చారు. ఈ సినిమా పూర్తయిన తర్వాత తారక్ ప్రశాంత్ నీల్ చిత్రం షూటింగ్‌లో పాల్గొనున్నారు.

# గోలీమార్ సీక్వెల్ రెడీ అవుతున్న పూరీ



అగ్ర దర్శకుడు పూరీ జగన్నాథ్ ప్రస్తుతం ఒక సాలిడ్ కంబ్యాక్ కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఆయన గత చిత్రాలైన లైగర్, డబుల్ ఇస్మార్ట్ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అవ్వడంతో ఎలాగైన మళ్లీ హిట్టు కొట్టాలనే కసితో పని చేస్తున్నాడు. ఈ క్రమంలోనే ఆయన లేటెస్ట్ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ బయటికి వచ్చింది. పూరీ జగన్నాథ్ గోపిచంద్ కాంబోలో వచ్చిన సూపర్ హిట్ చిత్రం గోలిమార్. ప్రియమణి కథానాయికగా నటించగా.. బెల్లంకొండ సురేష్ బాబు ఈ సినిమాను నిర్మించాడు. 2010లో విడుదలైన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా గోపిచంద్ కెరీర్‌లో మరిచిపోలేని చిత్రంగా మిగిలింది. పోలీస్ మాఫీయా బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రంలో గంగారాం అనే పోలీస్ పాత్రలో ఆకట్టుకున్నాడు గోపిచంద్. అయితే ఈ సినిమా వచ్చి 15 ఏండ్ల అవుతున్న తర్వాత ఈ సినిమాకు పూరీ జగన్నాథ్ సీక్వెల్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన స్క్రిప్ట్ పనులు కూడా పూర్తయినట్లు తెలుస్తుంది. గోపిచంద్ కూడా ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సీక్వెల్‌ను కూడా బెల్లంకొండ సురేష్ నిర్మించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## ఏపీ మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 20, రిపబ్లిక్ న్యూస్ :-
గోస్పాడు మండల కేంద్రంలో ని ఏపీ మోడల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. పాఠశాల పరిసర ప్రాంతాలు, తరగతి గదులను శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆర్ఓ ప్లాంట్‌లో లీకేజీ సమస్యను గుర్తించి మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలలోని గ్రంథాలయాన్ని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు పుస్తకాలు, కుర్చీలు, ర్యాక్లు వంటి లైబ్రరీ సామాగ్రి తప్ప ఎటువంటి వస్తువులు ఉంచకూడదన్నారు. పాఠశాలలో ఇంకా మిగిలిపోయిన స్కూల్ బ్యాగులను పరిశీలిస్తూ పాఠశాలకు ఎన్ని సంచులు ఇండెంట్ చేయబడ్డాయి? ఎన్ని సంచులు పంపిణీ చేయబడ్డాయి? ఎన్ని సంచులు మిగిలి ఉన్నాయి? సంచులు ఎందుకు ఎక్కువగా ఇండెంట్ చేయబడ్డాయి? వీటిపై సవివరమైన నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో రైటింగ్ ప్యాడ్ లేకుండా కుర్చీలను ఉపయోగించే విద్యార్థులతో పరీక్ష నిర్వహించే అంశంపై నివేదిక ఇవ్వాలన్నారు. పాఠశాలలోని ల్యాబ్ గదులన్నింటికీ తాళాలు వేయకుండా వాటిని క్రమం తప్పకుండా వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలోని వైద్యశాలతో పాటు మెట్ల పక్కన గదులను శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల పరిసరాల్లో చెల్లాచెదురుగా వున్న ఐఎఫ్ పి బాక్స్‌లను శుభ్రం చేయడంతో పాటు ఆవరణను చక్కగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## ఎంఎస్ఎంఈ సర్వే కు సహకరించండి

### జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి



కర్నూలు, ప్రతినిధి ఫిబ్రవరి 20: (రిపబ్లిక్ న్యూస్)
జిల్లాలో ఎంఎస్ఎంఈ సర్వే వచ్చే నెల 15 వరకు జరుగుతుందని, ఈ సర్వే ద్వారా వ్యాపారులకు సంబంధించిన ప్రతి షాపు, పరిశ్రమ నుంచి పూర్తి స్థాయిలో వివరాలను ప్రత్యేక యాప్ ద్వారా నమోదు చేయడం జరుగుతోందని, వ్యాపారులు, పరిశ్రమల యజమానులు ఈ ఎంఎస్ఎంఈ సర్వే కు సహకరించాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా గురువారం నాడు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు..ఎంఎస్ఎంఈ సర్వే ద్వారా పరిశ్రమలకు ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు..ఈ సర్వే అనంతరం ఉద్యమ్ గుర్తింపు సంఖ్య జారీ చేయబడుతుందని, బ్యాంకు నుంచి రుణాల మంజూరు ప్రక్రియ వేగవంతంగా జరుగుతుంధని,
మార్కెటింగ్ ఈ-కామర్స్ ద్వారా వ్యాపారాలు విస్తరించుకునే వీలు ఉంటుందని, ప్రభుత్వ కార్యాలయాలలో జరిగే టెండర్స్ లో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు..అందువల్ల పరిశ్రమలను, షాపు లను సందర్శించే సచివాలయ సిబ్బందికి ఆధార్ నెంబర్ తో సహా పూర్తి వివరాలను అందించి ఎంఎస్ఎంఈ సర్వే కు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు..

## మహానందీశ్వరుడి హుండీ ఆదాయం రూ.59.87 లక్షలు



మహానంది, ఫిబ్రవరి 20, (రిపబ్లిక్ న్యూస్):-
మహానంది పుణ్యక్షేత్రంలో మహానందీశ్వర స్వామివారి హుండీ, ఉభయ దేవాలయాల హుండీ లెక్కింపు నిర్వహించగా రూ.59,87108 ఆదాయం వచ్చినట్లు మహానంది దేవస్థానం ఈవో ఏం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం మహానంది ఆలయంలోని అభిషేకం మండపంలో స్వామివారి హుండీతో పాటు ఉభయ దేవాలయాల హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా 68 రోజులకు గాను స్వామివారికి రూ. హుండీ కానుకల ద్వారా రూ.58,56,681,అన్న ప్రసాదం హుండీ ద్వారా రూ 99,110, గో సంరక్షణ హుండీ ద్వారా రూ.31,317,మొత్తం 59,87,108 ఆదాయం వచ్చిందన్నారు.ఈ లెక్కింపు కార్యక్రమంలో ఏఈఓ మధు, నంద్యాల డివిజన్ ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ హరిచంద్ర రెడ్డి,టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్‌రెడ్డి,ఆలయ అర్చకులు, సిబ్బంది, వివిధ జిల్లాల నుంచి వచ్చిన బాలాజీ సేవా ట్రస్ట్,తిరుమల బాలాజీ సేవా సమితి, భ్రమరాంబికా సేవా సమితి సేవకులు,తదితరులు పాల్గొన్నారు.



# ఏపీలో మైనారిటీల సంక్షేమానికి

# పిఎంజెవికె కింద రూ. 600 కోట్లు ఇవ్వండి

**కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ లేఖ**

**రూ.1000 కోట్ల ప్రతిపాదనలో 60%కేంద్ర వాటా ఇవ్వాలని కోరిన మంత్రి**



**అమరావతి ఫిబ్రవరి 20( రిపబ్లిక్ న్యూస్) :**
ఆంధ్ర ప్రదేశ్ లో మైనారిటీల సామాజిక ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి, మైనారిటీ ప్రజల జీవన నాణ్యతను పెంపొందించడానికి ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద(%ూవీజీఎఖ%) రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల ప్రతిపాదనలకు కేంద్రం వాటా కింద రూ. 600 కోట్లు ఇవ్వాలని కోరుతూ కేంద్ర మైనారిటీ మంత్రిత్వ శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం లేఖ రాశారు. కేంద్రమంత్రికి రాసిన లేఖలోని ముఖ్యమైన అంశాలను ప్రస్తావిస్తూ అమరావతిలో మంత్రి ఫరూక్ ఒక ప్రకటనను విడుదల చేశారు.
మైనారిటీల సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆంధ్రప్రదేశ్ ఒక మార్గదర్శక రాష్ట్రంగా కేంద్ర నిధులను ఉపయోగించుకుంటున్నదని పేర్కొన్నారు.రాష్ట్ర మైనారిటీల ఫైనాన్స్ కార్పొరేషన్, రాష్ట్రంలోని వక్ఫ్ భూముల రక్షణ మరియు అభివృద్ధి కోసం, వక్ఫ్ బోర్డు, వక్ఫ్ ఆస్తుల సర్వే మరియు డిజిటలైజేషన్ కోసం, క్రైస్తవుల సంక్షేమం కోసం, క్రైస్తవ మైనారిటీల ఫైనాన్స్ కార్పొరేషన్, దూదేకుల ముస్లిం మైనారిటీల కోసం దూదేకుల సమాఖ్య, ఉర్దూ భాషా అభివృద్ధి కోసం ఉర్దూ అకాడమీ, మైనారిటీల విద్యా అభివృద్ధి కేంద్రం, మైనారిటీల కమిషన్ మరియు వక్ఫ్ ట్రిబ్యునల్ వంటి జుడిషియల్ సంస్థలు, మైనారిటీల సంక్షేమం కోసం ప్రధానమంత్రి 15 పాయింట్ల కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో కూడా ఏపీ ముందు ఉన్నదన్న విషయాన్ని కేంద్రమంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు.
2011 జనాభా లెక్కల ప్రకారం ఏపీ లో మైనారిటీల జనాభా దాదాపు 43.46 లక్షలు ఉందన్నారు.2014-2019 ఆర్థిక సంవత్సరాలలో కేంద్రం నిధులను సమర్థవంతంగా వినియోగించడం జరిగిందని అన్నారు. మైనారిటీల సంక్షేమానికి ఎన్డిఏ కట్టుబడి ఉందని, మైనారిటీల సంక్షేమం కోసం మ్యానిఫెస్టో ప్రకారంగా ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు మైనార్టీల సంక్షేమం కోసం పిఎంజెవికె కింద రూ. 1000 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించి డీటెయిల్ ప్రాజెక్టు రిపోర్ట్ (డి పి ఆర్ ) లతో కూడిన ప్రతిపాదనలు కేంద్రం దృష్టికి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. పీఎంజెవికె పథకం కోసం 2024-2025 కు రూ. 208.24 కోట్లు,2025-2026 బడ్జెట్లో రాష్ట్ర వాటాగా రూ. 250 కోట్లు కేటాయించడం జరిగిందని కేంద్ర మంత్రికి రాసిన లేఖలో ఫరూక్ పేర్కొన్నారు. పీఎంజెవికె కింద 2025-2026 లో మైనార్టీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కొత్త ప్రాజెక్టులపై దృష్టి సారించడం జరిగిందని , ఇందులో భాగంగానే రూ. 1000 కోట్లతో కార్యాచరణ సిద్ధం చేశామని, కేంద్రం వాటా కింద రూ. 600 కోట్లు ఇవ్వాలని మంత్రి ఫరూక్ లేఖలో పేర్కొన్నారు.

**రూ. 1000 కోట్లతో మైనార్టీ మంత్రిత్వ శాఖ ప్రతిపాదనలు ఇవే**

- విజయవాడ, గుంటూరు, నంద్యాల,విశాఖపట్నం, కడప, నెల్లూరు జిల్లా కేంద్రాలలో ఒక్కొక్క స్పోర్ట్స్ సెంటర్, ఒక్కొక్క దానికి రూ. 10 కోట్లు మొత్తం రూ. 60 కోట్లతో నిర్మాణం
- రాష్ట్రంలోని 6 మేజర్ జిల్లా కేంద్రాలలో మినీ ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేయడం ద్వారా డెవలప్మెంట్ కం ప్రొడక్షన్ సెంటర్ల నిర్మాణాలకు రూ. 120 కోట్లతో నిర్మాణ ప్రతిపాదన.
- గుంటూరు ఆటోనగర్, నంద్యాల ఆటోనగర్ లను అన్ని విధాలుగా ఉన్నతి, అభివృద్ధికి రూ. 40 కోట్లు వెచ్చింపుకు ప్రతిపాదన.
- విశ్వకర్మ కింద మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఒనిపెంట( ఇత్తడి వస్తువులు ), ఏలూరు (కార్పెట్లు ), ఇంకొల్లు (వ్యవసాయ పనిముట్లు) గ్రామాలలో ఆయా వృత్తి నైపుణ్య దారుల సంక్షేమానికి రూ. 6 కోట్లతో అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన.
- రాష్ట్రంలోని మసీదులు, దర్గాలు, చర్చిలు, జైన్ దేవాలయాలలో సోలార్ ప్లాంట్ లో ఏర్పాటుకు రూ.10కోట్లతో ప్రతిపాదన.
- నంద్యాల/ అనంతపురం, కర్నూలు జిల్లాల పరిధిలో 2 మెగా సోలార్ పవర్ ప్లాంట్ల నిర్మాణానికి రూ. 200 కోట్లతో ప్రతిపాదన.
- ఉద్యానవన రంగ అభివృద్ధికి అనుకూలతలు ఉన్న నంద్యాలలో 100 ఎకరాలలో నర్సరీల ఏర్పాటు, మరో 100 ఎకరాలలో సేంద్రీయ వ్యవసాయానికి అవసరమయ్యే ఉత్పత్తుల కు రూ. 50 కోట్లతో ప్రతిపాదన.
- రాష్ట్రంలో 21 సద్భావన మండపాల నిర్మాణాలకు ఒక్కొక్క దానికి రూ. 5 కోట్లు మొత్తం రూ. 105 కోట్లు తో ప్రతిపాదన.
- రాష్ట్రంలో నిలిచిపోయిన నిర్మాణాల పూర్తికి రూ. 104 కోట్లతో నిర్మాణ ప్రతిపదన.
- మైనారిటీ మంత్రిత్వ శాఖకు అనుబంధంగా విద్యా శాఖకు సంబంధించి పాత పనుల పునరుద్ధరణ, నైపుణ్య అభివృద్ధి, వైద్య రంగాల కోసం రూ. 300 కోట్లతో పనులు చేపట్టేందుకు డి పి ఆర్ లు రూపకల్పన.
- మొత్తం రూ 995 కోట్ల ప్రతిపాదనలకు గాను కేంద్రం వాటా రూ.600 కోట్లు ఇవ్వాలని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు కు రాసిన లేఖలో రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కోరారు

# సకాలంలో పి4 సర్వే పూర్తి చేస్తాం

**వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ కె.విజయానంద్ కి వివరించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**






నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 20, రిపబ్లిక్ న్యూస్ :-
జిల్లాలో పి4 సర్వే ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందికి పూర్తిస్థాయి శిక్షణనిచ్చి మార్గదర్శకాలు జారీ చేశామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివరించారు. గురువారం ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఏపీపీఎస్సీ, గ్రూప్-2 పరీక్షలు, ఇంటర్మీడియట్ పరీక్షలు, పి4 సర్వే, ఎంఎస్ఎంఈ సర్వే తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లు, సంబంధిత ఉన్నతాధికారులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, డిఆర్ఓ రామునాయక్, సిపిఓ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.
లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పి4 సర్వేపై గ్రామ వార్డు సచివాలయ సిబ్బందికి సంపూర్ణ శిక్షణనిచ్చి పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదించారు. అన్ని గ్రామాల్లో గురువారం నుండి పి4 సర్వే ప్రారంభమైందని కలెక్టర్ వివరించారు. ఈ సర్వేలో మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులను భాగస్వామ్యం చేసి సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. మార్చి రెండో తేదీలోగా పి4 సర్వే పూర్తి చేసి సేకరించిన సర్వే వివరాలపై సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించుకుని నివేదిక సమర్పిస్తామని కలెక్టర్ నివేదించారు.లిలివీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షల కోసం త్వరగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. పరీక్షల ప్రశ్నాపత్రం మూమెంట్ ను పోలీసులు తనిఖీలు చేసేలా చర్యలు తీసుకోవాలని డివిఈఓ సునీతను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల కోసం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే పెండింగ్లో ఉన్న ఎంఎస్ఎంఈ సర్వే పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొనేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జవహర్ బాబును కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డీఏ పిడి శ్రీధర్ రెడ్డి, జడ్పి డిప్యూటీ సిఈఓ సుబ్బారెడ్డి, భూగర్భ జల శాఖ డిడి రఘురాం, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు యూరియా అమ్మితే చర్యలు





మహానంది ,ఫిబ్రవరి 20, (రిపబ్లిక్ న్యూస్):
ఎరువుల డీలర్లు యూరియాను నిల్వ చేసి, అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అనుమతి ఉన్న ఎరువులు మాత్రమే అమ్మాలని మండల వ్యవసాయ అధికారి బి. నాగేశ్వరరెడ్డి హెచ్చరించారు. గురువారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని దీప్తి ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, గఫారియా పెస్టిసైడ్స్ ఎరువులు,పురుగు మందుల దుకాణాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎరువుల డీలర్లు ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారమే వ్యాపారం చేయాలని , యూరియాను గరిష్ట చిల్లర ధర కంటే అధిక ధరకు అమ్మితే చట్ట ప్రకారము కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగిందన్నారు. ప్రతి రైతుకు విధిగా బిల్లులు అందజేయాలని, రైతుకు ఫారం ఎం లోనే బిల్లులు ఇవ్వాలని, అనుమతి ఉన్న ఎరువులు మాత్రమే రైతులకు అమ్మాలని తెలిపారు.ఎరువుల డీలర్లు స్టాక్ రిజిస్టర్లో వివరాలు సక్రమంగా పొందుపరచాలన్నారు. ప్రతిరోజు ఎరువుల ధరల పట్టిక నందు, ఎరువుల ధరలు చూపించాలన్నారు. మండలంలో రైతు సేవా కేంద్రాలు, పిఎసిఎస్ సొసైటీ ల ద్వారా ఎరువులు అందజేస్తున్నామని తెలిపారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com